**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 28-06-2025 | సంపుటి : 11 | సంచిక : 151 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తాం: సీఎం చంద్రబాబు



అమరావతి: ఐటీలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్ అని వెల్లడించారు. అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.ఇవాళ(శుక్రవారం) గుంటూరు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. జిందాల్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండింగ్ అయ్యారు. సీఎంకు గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆర్వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ ఏఐ హ్యాకథాన్ నిర్వహించారు. హ్యాకథాన్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే కృత్రిమ మేధ హ్యాకథాన్ ప్రారంభించారు. అయితే.. పోలీస్ ఏఐ హ్యాకథాన్ మూడు రోజుల పాటు జరగనుంది. పోలీస్ శాఖలో కృత్రిమ మేధ వినియోగంపై పలు ప్రదర్శనలు జరిగాయి. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశామని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. టెక్నాలజీ లేనప్పుడే తానేంటో చూపించానని ఉద్ఘాటించారు. ఇప్పుడు టెక్నాలజీ ఉంది.. ఎవరైనా తప్పు చేస్తే ఏం చేయాలో చేసి చూపిస్తానని హెచ్చరించారు. పల్నాడులో ఏం జరిగిందో మీరు చూశారని తెలిపారు. తప్పు చేసి మళ్లీ బుకాయిస్తున్నారని జగన్‌పై మండిపడ్డారు. గంజాయి పండిస్తాం తమను అడగొద్దని అంటే తాటతీస్తానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. తెనాలిలో రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌ని మాజీ సీఎం జగన్ పరామర్శించారని దుయ్యబట్టారు. గంజాయి బ్యాచ్ కోసం శాంతిభద్రతల సమస్య సృష్టిస్తే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. జగన్ తన బాబాయిని చంపి నా మీద నెపం మోపి నాటకాలు ఆడారని ధ్వజమెత్తారు సీఎం చంద్రబాబు.వివేకాది గుండెపోటు అని ప్రచారం చేసి పోస్టుమార్టం తర్వాత డ్రామా ఆడారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పోలీసులు అప్పుడు ఏమాయిపోయారని ప్రశ్నించారు. ఘోరాతి ఘోరంగా చంపినవాళ్లు రాజకీయాలకు అర్హులా అని నిలదీశారు. ఒకప్పుడు రౌడీల పక్కన నిలబడాలంటేనే రాజకీయ నేతలు సిగ్గుపడేవాళ్లని అన్నారు. ఇప్పుడు రౌడీలే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తామని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో పోలీసులే చొరవ తీసుకోవాలని సూచించారు. సీబీఎన్ సీఎంగా ఉంటే క్రిమినల్స్‌కు చోటు ఉండదని స్పష్టం చేశారు. నేర నియంత్రణ అదుపులో ఉన్న రాష్ట్రాల్లోనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**గ్రీవెన్స్ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు** :రేపటి(శనివారం) నుంచి రెండు రోజులపాటు టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. చంద్రబాబు రాక సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు చేపట్టారు. రేపు(శనివారం) పార్టీ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఎల్లుండి(ఆదివారం) ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. జూన్ 2వ తేదీ నుంచి ప్రజల్లోకి కూటమి నేతలు వెళ్లేలా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు కూటమి నేతలు వివరించనున్నారు. ఈ కార్యచరణపై నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

## ప్రపంచ పోలీసు క్రీడా పోటీలకు భారత్ ఆతిథ్యం



ఢిల్లీ: ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక అయింది. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా (ంఎతిబి జాష్ట్రజీష్ట్ర) వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. 1985 నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ప్రపంచ క్రీడలు జరిగాయి.ఎనిమిదిసార్లు అమెరికా, ఐదుసార్లు కెనడా, నాలుగుసార్లు యూరప్, రెండుసార్లు బ్రిటన్, ఒకసారి చైనా నిర్వహించింది. 2007లో అడిలైట్‌లో జరిగిన క్రీడల్లో తొలిసారి ఇండియన్ పోలీస్ కంటింజెంట్ పాల్గొంది. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## దీపావళి నాటికి టిడ్కో ఇళ్ల అప్పగింత

### మంత్రి నారాయణ వెల్లడి




ఒంగోలు,జూన్27: టిడ్కో ఇళ్లపై లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణశుభవార్త చెప్పారు.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. మాట్లాడుతూ.. లబ్దిదారులకు దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వచ్చినా.. ఉన్నా.. ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. మున్సిపాలిటీలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం.

## పర్యాటకంగా ఏపిని అభివృద్ధి చేస్తా

### సీఎం చంద్రబాబు నాయుడు



విజయవాడ,జూన్27: ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. విజయవాడలో నిర్వహించిన టూరిజం కాన్‌క్లేవ్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఆగస్టు 15లోగా అన్ని సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తామని తెలిపారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్న బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. పర్యాటక శాఖకు సలహాదారుగా ఉండాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారువిజయవాడలో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారమని, యోగా నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ప్రధాని మోడీ యోగాను దేశంలో ప్రమోట్ చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా డే ఇంత గ్రాండ్ గా జరుగుతుందని ఎవరూ ఊహించలేదని.. కానీ 3 లక్షలకు పైగా విశాఖపట్నంలో పాల్గొని గిన్నిస్ రికార్డ్ సృష్టించారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ లో వెల్నెస్ కి చిరునామా అవుతుంది. అందరికి యోగ అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. రామ్ దేవ్ బాబాను ఏపీకి టూరిజం సలహాదారుగా ఉండాలని కోరుతున్నానని అన్నారు. కమ్యూనిజం.. సోషలిజం.. క్యాప్టిలిజం.. అన్ని ఇజాలు పోయాయని.. టూరిజం ఒక్కటే మిగిలిందని నేను ఎప్పుడో చెప్పాను. నేను గతంలో టెక్నలాజిని ప్రమోట్ చేశాను. గతంలో బిల్ గేట్స్ తో సమావేశం తర్వాత హైదరాబాద్ లో సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాట్సాప్ లో 700 కు పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. టూరిజం ఒక్కటే ఉద్యోగాలు ఇవ్వగలదు. ప్రకృతి ఆహారం, యోగతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, శ్రీశైలం తో పాటు అనేక పుణ్య క్షేత్రాలు ఉన్నాయన్నారు. అలాగే కొనసీమ, రాజమండ్రి గోదావరి, మదనపల్లి హార్స్ లీ హిల్స్ వంటి ప్రదేశాలు ఉన్నాయన్నారు. టూరిజం భవిష్యత్ లో గేమ్ చేంజర్ అన్నారు. టూరిజంలో పెట్టుబడులు జివిస్టీ మినహాయింపు ఉంటుందన్నారు. మోడల్ టూరిజానికి ఏపీ చిరునామాగా ఉంటుందని, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 వేల హోటల్ రూమ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. భవిష్యత్ లో హోటల్ రూమ్స్ 50 వేలకు పెరగాలన్నారు. ఆంధప్రదేశ్ టూరిజంలో ప్రపంచం లోనే నెంబర్ 1 అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఏపీలో నదులు వాటర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదు

### మరోమారు స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి




విశాఖపట్నం,జూన్27: కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు వేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉద్ఘాటించారు. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా గోస పెడుతున్న రేవంత్ సర్కార్.. కేటీఆర్ ఫైర్

హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణ రావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కనీసం పట్టెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో విద్యార్థి జాగో.. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.



# సంపాదకీయం

శనివారం 28-06-2025

## చిన్న పార్టీలకు కాలం చెల్లినట్టేనా

జమిలి ఎన్నికలపై వ్యవహారం మెల్లగా ముందుకు కదులుతోంది. ఇప్పటికే పార్లమెంట్ ముందుకు బిల్లు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. సో ఇప్పుడు ఆ జేపీసీ సంప్రదింపుల్లో బిజీబిజీగా ఉంది. యూపీ, ఉత్తరాఖండ్ లో పర్యటించింది. అభిప్రాయాలు తెలుసుకుంది. ఎటు చేసి వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్ క్లియర్ చేస్తున్నట్లుగానే పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది. రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఓటు వేయాలనుకున్నప్పుడు జనం ఆలోచన ఎలా ఉండబోతోంది? 2027లో ఎన్నికలు జరిగితే 2032లో టెన్యూర్ ముగింపు. లోక్ సభతో పాటే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ఈ జమిలితో పదవీకాలానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ వెనకా ముందు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే పరిస్థితి మారబోతోంది. అంటే 2026, 2027, 2028లో జరిగే రాష్ట్రాల అసెంబ్లీలు ఐదేళ్లు ప్రశాంతంగానే ఉంటుంది. ఆ తర్వాతే కథ మారుతుంది. అంటే 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. ఆ టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే 2034లో జమిలి వస్తే.. రెండేళ్లకే పదవీకాలం ముగిసిపోతుంది. అంటే 2032లో ఎలక్షన్ జరిగితే 2034లో డిజాల్వ్ కావాల్సిందే అన్న మాట. సో అక్కడ కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. ఇక 2033లో రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే అప్పుడు ఏం చేస్తారన్నది ఇంట్రెస్టింగ్ గా మారుతోంది. ఆపద్ధర్మ సీఎంగా ప్రకటించి ఏడాది కొనసాగిస్తారా.. లేదంటే రాష్ట్రపతి పాలన విధిస్తారా అన్నది కీలకంగా మారింది. ఎందుకంటే ఏడాది వ్యవధిలోనే రెండుసార్లు ఎన్నికలు అంటే ఖర్చు భారమే. ఓటర్లకు కూడా ఇబ్బందికరమే. యూపీ, పంజాబ్, మణిపూర్, గోవా ఎన్నికలు. 2027లో గుజరాత్, హిమాచల్, ఉత్తరాఖండ్, యూపీ, పంజాబ్, మణిపూర్, గోవాలో ఎన్నికలు ఉన్నాయి. వీటి టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే రెండేళ్ల కోసం మళ్లీ ఇక్కడ ఎలక్షన్ జరపాల్సి ఉంటుంది. ఇక 2028లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మిజోరాంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. 2033 వరకు టెన్యూర్ ఉంటుంది. ఆ తర్వాత ఈ అసెంబ్లీ పదవీకాలాన్ని ఏడాది పాటు అంటే 2034లో జరగబోయే జమిలి ఎన్నికల వరకు పొడగించే అవకాశం ఉంటుంది. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని కంటిన్యూ చేసే ఛాన్స్ ఉంది. అసోం, కేరళ, తమిళనాడు, బెంగాల్ కు మూడేళ్ల పదవీకాలం దొరకనుంది. సో రాష్ట్రాల్లో పరిస్థితులు పూర్తిగా మారుతాయి. ఈవీఎంలు పెంచుకోవాల్సిన అవసరం. పార్లమెంటులో బిల్లును ఆమోదించడానికి విస్తృతమైన చర్చ అవసరం. రాజ్యాంగం, చట్టాలు, రూల్స్ అన్నీ ఓకే అయ్యాక అప్పుడు మరో సవాల్ మొదలువుతుంది. లాజిస్టిక్, ఆర్థిక సవాళు ఎదురవుతాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల సంఖ్యను రెట్టింపు చేసుకోవాలి. అలాగే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయాలి. ఒకేసారి ఎన్నికలు జరిగితే కొత్త ఇ౦ఓఎల కోసం ప్రతి 15 సంవత్సరాలకు 10 వేల కోట్లు అవసరమని ఇఅఎ అంచనా వేసింది. జమిలి పోలింగ్ కోసం చాలా మ్యాన్ పవర్ అవసరం. ఎన్నికల ఫలితాలు ఆలస్యమయ్యే ఛాన్స్ ఉందన్న వాదన ఉంది. చిన్న చిన్న ఎలక్షన్లకే హింస కట్టడి చేయలేని పరిస్థితులు కొన్ని రాష్ట్రాలు, ప్రాంతాల్లో ఉంటున్నాయి. ఒకే పార్టీ ఆధిపత్యానికి దారితీస్తుందన్న భయాలు. అయితే వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనను చాలా పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా ఇండియా కూటమిలోని పార్టీలు వద్దేవద్దంటున్నాయి. జమిలి బిల్లు రాజ్యాంగ విరుద్ధమంటోంది కాంగ్రెస్. ఈ ప్రతిపాదన దేశంలో ఒకే రాజకీయ పార్టీ ఆధిపత్యానికి దారితీస్తుందని, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని బలహీనపరుస్తుందని కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రతిపాదన రాష్ట్రాల స్వయంప్రతిపత్తి, అలాగే ప్రాంతీయ సమస్యలు నిర్లక్ష్యానికి గురవుతాయని సమాజ్ వాదీ పార్టీ అంటోంది. అటు తృణమూల్ కాంగ్రెస్ కూడా జమిలి ఎన్నికలకు వ్యతిరేకమే అన్నది. రాష్ట్ర సమస్యలను డామినేట్ చేస్తాయన్న చర్చ. ఇది ప్రాంతీయ పార్టీలకు నష్టం కలిగిస్తుందని, జాతీయ సమస్యలు రాష్ట్ర స్థాయి సమస్యలన డామినేట్ చేస్తాయని వాదిస్తోంది. ఈ ప్రతిపాదన సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తుందనుకుంటున్నారు. డీఎంకే కూడా జమిలి బిల్లును వ్యతిరేకించింది. ఇది రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, ప్రాంతీయ పార్టీలకు ప్రతికూలంగా ఉంటుందని వాదిస్తోంది. జాతీయ పార్టీలు ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉంటుందన్న ఆందోళన డీఎంకేలో ఉంది. శివసేన ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే ఐఐ పార్టీ, ఆర్జేడీ కూడా వ్యతిరేకంగా ఉన్నాయి. ప్రజాధనం ఆదా, ప్రభుత్వ ఖజానాకు మేలన్న కేంద్రం. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాధనం ఆదా అవుతుందని, ప్రభుత్వ ఖజానాకు మేలు జరుగుతుందంటున్నారు. మాటి మాటికి ఓట్లు వేయాల్సిన పని జనానికి తప్పుతుందంటున్నారు. అలాగే ప్రజలు, ప్రభుత్వం, అధికారుల సమయం ఆదా అవుతుందని చెబుతున్నారు. ఒక్కసారి ఎన్నికలు జరిగి ప్రజామోదంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే వారు. పాలసీ మేకింగ్ పై పూర్తిస్థాయి ఫోకస్ పెట్టేందుకు ఛాన్స్ ఉంటుందంటున్నారు. మాటిమాటికీ వచ్చే ఎన్నికల కోడ్ తో అభివృద్ధి పనులకు బ్రేక్ పడకుండా ఉంటుందంటున్నారు. అంతే కాదు.. ఒకేసారి ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక సంస్థలకు ఓటు వేయడం అంటే.. జనం కూడా ఆసక్తిగా పోలింగ్ కేంద్రాలకు వస్తారని దీంతో ఓట్ల శాతం పెరుగుతుందన్న లాజిక్స్ వినిపిస్తున్నారు. ఒకేసారి పోలింగ్ అంటే జనంలో ఆసక్తి. ఇక వేర్వేరుగా జరిగే పోలింగ్ తో బ్లాక్ మనీ పెరుగుతుందని, జమిలితో ఆ నల్లధనం ప్రవాహానికి చెక్ పడుతుందంటున్నారు. తక్కువ గ్యాప్ లో ఎన్నికలు జరుగుతుంటే.. దీర్ఘకాల చేసేందుకే మొగ్గుచూపుతాయన్న వాదనను ఇంకొందరు వినిపిస్తున్నారు.

# కరాచీ టూ ఇండియా...వయా దుబాయ్...

ముంబై, జూన్ 27, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ.. పాక్‌తో కొంతమంది దొంగతనంగా వ్యాపారం సాగిస్తున్నారు. తాజాగా నవీ ముంబైలోని పోర్టులో ఓ భారీ షిప్ వచ్చింది. అందులో ఏకంగా 39 భారీ కంటైనర్లు పాకిస్థాన్‌కు చెందినవిగా అధికారులు గుర్తించారు. పూర్తి వివరాలు చూస్తే.. అక్రమ వ్యాపారం నియంత్రణలో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ నవీ ముంబైలోని నవా షెవా ఓడరేవులో పాకిస్తాన్ నుండి వచ్చిన వస్తువులతో నిండిన 39 కంటైనర్లను స్వాధీనం చేసుకుంది. 1,115 మెట్రిక్ టన్నులు ఉన్న ఈ కంటైనర్లు సుమారు రూ. 9 కోట్ల విలువైనవిగా అధికారులు అంచనా వేశారు. పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకుంటున్న నిషేధిత వస్తువులను థర్డ్ పార్టీ కంట్రీస్ నుంచి ఇండియాలోకి దిగుమతి చేసుకునే ప్రయత్నం జరిగింది. ప్రధానంగా దుబాయ్, యూఏఈ ద్వారా అడ్డుకునేందుకు "ఆపరేషన్ డీప్ మానిఫెస్ట్" అనే కోడ్‌నేమ్‌తో కూడిన ఈ హై-స్టేక్స్ ఆపరేషన్ ప్రారంభించారు అధికారులు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే ఈ కంటైనర్లు పట్టుబడ్డాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం.. స్వాధీనం చేసుకున్న వస్తువులు భారతదేశ దిగుమతి విధానాన్ని స్పష్టంగా ఉల్లంఘించాయి, ఇది పాకిస్తాన్ మూలాల ఉత్పత్తులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం, రవాణా చేయడాన్ని స్పష్టంగా నిషేధిస్తుంది. దిగుమతి చేసుకునే సంస్థ భాగస్వాములలో ఒకరిని గురువారం అరెస్టు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడుల తర్వాత, ప్రభుత్వం మే 2, 2025 నుండి పాకిస్తాన్‌లో ఉత్పత్తి అయిన లేదా ఎగుమతి చేసిన వస్తువుల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం లేదా రవాణా చేయడంపై సమగ్ర నిషేధం విధించింది. గతంలో, అటువంటి వస్తువులు 200 శాతం కస్టమ్స్ సుంకానికి లోబడి ఉండేవిఅయితే ఇన్ని కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ కొంతమంది దిగుమతిదారులు వస్తువుల మూలాన్ని తప్పుగా పేర్కొని, సంబంధిత షిప్పింగ్ పత్రాలను తారుమారు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. "రెండు వేర్వేరు సందర్భాలలో ఈ సరుకులను నవా షెవా పోర్టులో స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకులను ఐంఇ-మూలం అని తప్పుగా పేర్కొన్నారు. కానీ, నిజానికి అవి పాకిస్థాన్ వస్తువులు. భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి దుబాయ్ నుంచి వచ్చాయని దర్యాప్తులో తేలింది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది. దర్యాప్తులో ఈ వస్తువులను మొదట పాకిస్తాన్ నుండి దుబాయ్‌కు ఒక సెట్ కంటైనర్లు, ఓడలపై రవాణా చేశారని, ఆ తర్వాత భారతదేశానికి వెళ్లే మరొక సెట్ కంటైనర్లు, ఓడలకు బదిలీ చేశారని తేలింది. ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో సేకరించిన పత్రాల విశ్లేషణ, వస్తువులను మరింత పరిశీలించినప్పుడు

పాకిస్తాన్‌లోని కరాచీ ఓడరేవు నుండి కార్గో తరలింపు మార్గాలు, దుబాయ్‌లోని జాబెల్ అలీ ఓడరేవు వద్ద భారత ఓడరేవులకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌షిప్‌మెంట్‌లు బయటపడ్డాయి. పాకిస్తాన్ సంస్థలతో డబ్బు బదిలీలు/ఆర్థిక సంబంధాలను కూడా అధికారులు గుర్తించారు. ఇది అక్రమ ఆర్థిక ప్రవాహాల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తించింది. "ఈ మొత్తం కార్యనిర్వహణ విధానం పాకిస్తాన్, యూఏఈ జాతీయులతో కూడిన సంక్లిష్టమైన లావాదేవీల వెబ్ ద్వారా నిర్వహించారు. ఇది వస్తువుల నిజమైన మూలాన్ని, అంటే పాకిస్తాన్‌ను అస్పష్టం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ జోడించింది.

# పార్టీపై బిగిస్తున్న రేవంత్ పట్టు



హైదరాబాద్, జూన్ 27, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రమంగా పార్టీపైన పట్టుబిగించే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ కు ఎవరూ శత్రువులుండరు. ఆ పార్టీ నేతలే. ఇది ఇప్పుడు మొదలయింది కాదు. దేశంలో ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా లేకపోయినా పైకి పార్టీ లేచే కొద్దీ కిందకు లాగే వాళ్లు ఎక్కువ మంది ఉంటారు. అందుకే చాలా మంది చాలా రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ప్రత్యర్థి పార్టీల నేతల కంటే సొంత పార్టీ నేతలకే ఎక్కువ భయపడుతుంటారు. అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది తమ కారణంగానే నని భావించి తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటారు. ఎమ్మెల్యే టిక్కెట్ రాకపోతే.. ఎమ్మెల్సీని అడుగుతారు. అదిఇస్తే మంత్రి పదవి సంగతేంటని ప్రశ్నిస్తారు. కుటుంబంలో ఒకరికి టిక్కెట్ ఇచ్చి మంత్రిపదవిని ఇచ్చినా మిగిలిన కుటుంబ సభ్యుల మాటేంటని నిలదీస్తారు. ఇక ఎప్పుడూ ప్రత్యక్ష్య ఎన్నికల్లో పోటీ చేయని వారు, వారి వల్ల ఒక్క ఓటు కూడా కాంగ్రెస్ గుర్తుపై వేయించలేని వారు సయితం తమకు పదవులకు కావాలని కోరతారు. కోరడమే కాదు గాంధీభవన్ లో కూర్చుని మరీ డిమాండ్ చేస్తారు. ఏకంగా మీడియా సమావేశం పెట్టి సొంత పార్టీ పైన, ప్రభుత్వంపైన విమర్శలు చేయడానికి కూడా వెనుకాడరు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ పాదయాత్రతో కాంగ్రెస్ సుదీర్ఘకాలం తర్వాత అధికారంలోకి వచ్చినా ఆ విజయం తమవల్లనేనంటూ డప్పాలుకొట్టుకున్న వారు అనేక మంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కూడా అసంతృప్తుల బెడద 2004 ముందు నుంచి ఆయన మరణించేంత వరకూ తప్పలేదు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండటంతో ఇప్పటి వరకూ పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోలేదు. ఆయన ఎక్కువగా పాలనపైనే ఫోకస్ పెట్టారు. మంత్రి వర్గ విస్తరణ కూడా పూర్తి కావడంతో పాటు స్థానికసంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. నియోజకవర్గ స్థాయి నేతలు కూడా మీసాలు మెలేస్తుండటం, సీనియర్ నేతలపైనా, మంత్రులపైనా విమర్శలు చేస్తుండటంతో రేవంత్ రెడ్డి పార్టీ అధినాయకత్వంతో మట్లాడి క్రమశిక్షణ కమిటిని నియమించుకున్నారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా ఉన్న వారు సయితం తమ ఇలాకాలో సొంత పార్టీ నేతలను విమర్శలు చేయడం కొంత ఇబ్బందిగా మారింది. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న హెచ్చరికలు పెద్దగా పనిచేయడంలేదు కాంగ్రెస్ లో క్రమశిక్షణ కమిటీ అనేది ఒక బ్రహ్మపదార్థం. 1999లో ఒక ఇన్సిడెంట్ గురించి మాట్లాడుకుందాం. అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్. కృష్ణా జిల్లా పర్యటనకు రోడ్డు మార్గాన బయలుదేరి వచ్చారు. జగ్గయ్య పేట అడ్డరోడ్డువద్ద సామినేని ఉదయభాను అనుచరులు మరొక కాంగ్రెస్ నేతను చితక బాదారు. ఆ నేత వైఎస్ కారులో ఉన్నా సరే కారు అద్దాలు బద్దలు కొట్టి బయటకు లాగి కొట్టారు. వెంటనే నందిగామలోని వసంత నాగేశ్వరరావు ఇంట్లో మీడియా సమావేశం పెట్టిన వైఎస్ సామినేని ఉదయభానును ఆరేళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఆరు నెలలకు తిరక్కుముందే జరిగిన ఎన్నికల్లో ఉదయ భానుకు టిక్కెట్ వచ్చింది. 1999లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలిచారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. తనకు బాగా సన్నిహితుడైన నాగర్ కర్నూలు ఎంపీ మల్లురవిని క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ గా నియమించారు. ఈ కమిటీ బెదిరింపులకు కాంగ్రెస్ నేతలు తలొగ్గుతారా? తోకముడుస్తారా? అంటే నవ్వడం మినహా మరొక సమాధానం రాదు. కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ అంటే కోరలు లేని పాము వంటిదని కార్యకర్తల నుంచి నేతల వరకూ అందరికీ తెలుసు. అందుకే ఇప్పుడు ఏర్పడిన క్రమశిక్షణ కమిటీ పార్టీ నేతలపై చర్యలు తీసుకుంటారని భావించడం అత్యాశే అవుతుంది. కొండా మురళిపైనో, మరొకరిపైనో వేటు వేసే ధైర్యం కాదు..కాదు... నిర్ణయం తీసుకునే హక్కు ఈ కమిటీకి లేదనే చెప్పాలి. అందుకే హస్తం పార్టీ అలా ఎప్పుడూ వెలిగిపోతుంది

# 345 పార్టీల తొలగింపు

న్యూఢిల్లీ, జూన్ 27, కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది..2019 నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన ఎలాంటి ఎన్నికలలో పోటీ చేయని 345 పార్టీలను.. రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఈ ప్రక్రియను త్వరలోనే ప్రారంభించబోతున్నట్టు ఎన్నికల సంఘం పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది..2019 నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన ఎలాంటి ఎన్నికలలో పోటీ చేయని పార్టీలను.. రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఇలా గత ఆరేళ్లుగా ఏ ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయకుండా, ఎన్నికల సంఘం ముఖ్యమైన షరతును నెరవేర్చడంలో 345 రాజకీయ పార్టీలు విఫలమైనట్లు ఈసీ తెలిపింది. పార్టీలు గత కొంత కాలంగా కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, దేశవ్యాప్తంగా ఎక్కడా తమ కార్యాలయాలను కూడా జరపలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే సదరు పార్టీలను రాజకీయ పార్టీల జాబితా నుంచి తొలగించే అంశంపై నిర్ణయం తీసుకోనున్నా?టు తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 2,800కు పైగా గుర్తింపు లేని పార్టీలు ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయ్యి ఉన్నాయని ఈసీ పేర్కొంది. వీటిని తొలగించే ప్రక్రియను త్వరలోనే ప్రారంభించనున్నట్టు ఈసీ తెలిపింది. ఓటరు జాబితాలో అక్రమంగా చేరిన వారు, విదేశాల నుంచి వలస వచ్చిన వారు, మరణించినవారి పేర్లు తొలగించడానికి కొత్తగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ప్రారంభించింది ఈ నేపథ్యంలో, ఓటుగా నమోదు కావాలంటే పుట్టిన తేదీ, జన్మించిన ప్రదేశాన్ని రుజువు చేసే ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ చర్యలు భారత పౌరసత్వ చట్టం, 1955లో పేర్కొన్న నిబంధనల ఆధారంగా తీసుకున్నవిగా ఈసీ స్పష్టం చేసింది. ఈసీ తెలిపిన ప్రకారం, గతంలో ఇంటెన్సివ్ రివిజన్ చివరిసారిగా 2003లో జరిగింది. అయితే, అప్పటి నుంచి దేశంలో పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్త ఓటర్లు వచ్చారు, చాలా మంది వలసబాటపట్టారు. కొందరి మరణాలు అధికారికంగా నమోదు కాలేదు. కొన్ని చోట్ల అక్రమ వలసదారులు ఓటర్ల జాబితాలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి ఇంటెన్సివ్ రివిజన్ ప్రాధాన్యత పెరిగింది. ఇది కేవలం ఓటర్ల జాబితా పరిశుద్ధతకే కాకుండా, ప్రజాస్వామ్యంలో నమ్మకాన్ని పెంచే మార్గంగా కూడా కనిపిస్తోంది.

# అదిలాబాద్ లో అదిగో పులి



అదిలాబాద్, జూన్ 27, దిలాబాద్ జిల్లా బోథ్ అడవుల్లో పెద్దపులి మరోసారి ప్రవేశించింది. తాజాగా బోథ్ మండలంలోని నారాయణ్ పూర్, రఘునాథ్ పూర్ అటవీ ప్రాంతంలో అటవి ప్రాంతంలో అమర్చిన కెమెరాలలో పెద్దపులి కదలికలు కనిపించాయి. రుతుపవనాల రాకతో తోడు వెతుక్కుంటూ మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి కవ్వాల్ అభయారణ్యానికి పులులు వస్తున్నాయి. భీంపూర్, డెడ్రా, తలమడుగు, ఘన్‌పూర్, నిగిని, మర్లపెల్లి అడవుల మీదుగా బోథ్, సారంగపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో పెద్దపులి ప్రవేశించినట్లు అధికారులు భావిస్తున్నారు. తాజాగా బోథ్, సారంగాపూర్ మండలాల సరిహద్దు అటవీ ప్రాంతంలో అమర్చిన కెమెరాలలో పులి కదలికలు గుర్తించినట్లు బోథ్ అటవీ రేంజ్ అధికారి ప్రణయ్ తెలిపారు. ఈ విషయమై బోథ్ అటవీ రేంజ్ అధికారి ప్రణయ్ ను జీఎజూ దేశం ఫోన్ ద్వారా వివరణ కోరగా.. ఆయన పలు విషయాలు వెల్లడించారు. పులి సంచారం వస్తవేమేనన్నారు. అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలో పులి సంచరిస్తున్నట్లు కనిపించిందన్నారు. అటవీ ప్రాంతంలో మూడు రోజులుగా పులి సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం పులి అడవిలోనే సంచరిస్తుందని, జనసంచారం ఉండే ప్రాంతాలకు రావడం లేదని కాబట్టి అటవీ సమీప గ్రామాలలో ఉండే జనాలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. కానీ అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో అడవిలోకి వెళ్ళకూడదని హెచ్చరిస్తున్నారు అటవీ అధికారులు. బోథ్ మండలానికి దక్షిణాన ఉన్న అటవి ప్రాంతం 1,600 హెక్టార్లలో దట్టంగా విస్తరించి ఉంది. పులి ఆహారానికి సరిపడా సాధు జంతువులు అడవిలో సమృద్ధిగా ఉండడంతో ప్రస్తుతం బోథ్ అటవీ ప్రాంతం పులి నివాసానికి ఆమోదయోగ్యంగా ఉంది. దీంతో ఎలాంటి ఆటంకాలు కలగకపోతే మరి కొన్ని రోజుల పాటు పులి బోథ్ అడవుల్లోనే సంచరించే అవకాశం ఉంది. గడిచిన సంవత్సర కాలంలో బోథ్ అడవుల్లో పులి సంచారం ఇది రెండోసారి. గత సంవత్సరం అక్టోబర్, నవంబర్ మాసాలాలో బోథ్ అటవీ ప్రాంతంలో కొన్ని రోజుల పాటు తిరిగిన జానీ పెద్దపులి తర్వాత సారంగాపూర్, భైంసా అటవీ ప్రాంతంలో సంచరించి చివరికి కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రవేశంచింది. అక్కడ నుంచి ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ మీదుగా మహారాష్ట్రలో ప్రవేశించి మళ్ళీ కాగజ్ నగర్ కారిడార్‌లో ప్రవేశించింది. సాధారణంగా కేవలం తోడు కోసం మాత్రమే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పులులు వలస వెళ్తాయి. తిప్పేశ్వర్ అభయారణ్యంలో ఉండే పులులు తోడు కోసం కవ్వాల్ అభయారణ్యనికి వలస వెళ్లడం సాధారణమే. తిప్పేశ్వర్ నుంచి కవ్వాల్‌కు వెళ్లడానికి పులులు పెన్ గంగా నదిని దాటి జిల్లాలోని భీంపూర్, తాంసీ, తలమడుగు మీదుగా బజార్ హత్నూర్ మండలంలోని డెడ్రా అడవులలో ప్రవేశిస్తాయి. అక్కడి నుంచి బోథ్, మహారాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతం గుండా నిగిని, మర్లపెల్లి అడవుల్లో వస్తాయి. ఆపై బోథ్, సారంగాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో ప్రవేశించి అక్కడి నుంచి సారంగపూర్, మామడ అడవిగుండా ప్రయాణిస్తాయి. అలా కవ్వాల్ అభయారణ్యానికి చేరుకోవడం సహజంగా జరుగుతోంది. ప్రతి ఏడాది ఈ మార్గంగుండానే పులులు కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రవేశించడానికి ప్రయత్నిస్తు ఉంటాయి. ప్రతి ఏడాది తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి కవ్వాల్ అటవీ ప్రాంతంలో పులులు ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నా అటవీ శాఖ నుంచి కనీస స్పందన ఎందుకు ఉండడం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నాయి.

# కరీంనగర్ లో ఊయల కార్యక్రమం.

కరీంనగర్, జూన్ 27, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి బ్రెయిన్ చైల్డ్‌గా.. చిన్నారుల కోసం ప్రారంభమైన ఆ పథకమే ఊయల. కరీంనగర్ మాతా, శిశు సంరక్షణ ఆసుపత్రిలో ఈ ఊయల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు అధికారులు. ఎవరైనా అనాథలుగా దొరికినా.. తమకు పిల్లలు వద్దనుకున్నా వారు పిల్లలను తీసుకొచ్చి ఈ ఊయలలో వేయొచ్చని తెలిపారు. అలా వదిలి వెళ్లిన చిన్నారుల బాగోగులు, కావాల్సిన వైద్య సదుపాయం అందించి, చైల్డ్ హోం ద్వారా చూసేలా ఊయల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం ఓ మూడేళ్ల వికలాంగురాలైన అమ్మాయిని మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఊయలలో వదిలివెళ్లారు. ఊయల కార్యక్రమం ప్రారంభం అయ్యాక ఇదే మొదటి కేసు. పురిటిలోని పిల్లలను మాత్రమే ఉద్దేశించిన ఊయలలో మూడేళ్ల అమ్మాయిని వదిలేసినా అధికారులు అదే ట్రీట్మెంట్ ఇచ్చి ఆమెకు చైల్డ్ హోంలో ఉంచేలా ప్రయత్నం చేస్తున్నారు. ఆలా వేసిన పిల్లల బాగోగులను అధికారులే చూసుకుంటున్నారు. పెరిగిన తరువాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత ఇస్తున్నారు. ఎవరికెవరు ఈ లోకంలో ఎవరికి ఎరుక అన్నట్టు.. ఏ తల్లిదండ్రులు కన్నారో తెలియకుండానే.. తల్లి పాలకు కూడా నోచుకోని పసిబిడ్డలకు జీవితాన్నిచ్చే ఈ ఊయల ఇప్పుడు అందరి మన్ననలందుకుంటోంది. అంతే కాకుండా ఎంతో మంది చిన్నారులను అనాదలు కాకుండా కాపాడుతూ.. పునర్జన్మనిస్తుంది.

# కమలంలో కాళేశ్వరం లొల్లి...



కరీంనగర్, జూన్ 27, తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు "ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు"గా, దీని రూపకల్పన, అమలు ఒక ఇంజినీరింగ్ అద్భుతమని బీఆర్ఎస్ చెబుతోంది. కానీ, ప్రతిపక్షాలు ఈ ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం అని, ప్రాజెక్టు నిర్మాణం అంతా లోపభూయిష్టంగా అభివర్ణిస్తున్నాయి. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ నేతలు చేస్తోన్న వ్యాఖ్యలు ఆ పార్టీనే గందరగోళంలోకి నెడుతున్నాయి. ఈ ప్రాజెక్టుపై నేతల మాటల వల్ల అసలు ఈ ప్రాజెక్టుపై పార్టీ స్టాండ్ ఏంటన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కాళేశ్వరంకు అనుకూలమా, వ్యతిరేకమా అన్న చర్చ కమలం పార్టీలో నడుస్తోంది. అయితే, ఈ గందరగోళానికి తెరదించేందుకు కమలం పార్టీ సీనియర్ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే, ఈ గందరగోళానికి కారణం ఏంటి, ఆ తర్వాత డ్యామేజ్ కంట్రోల్‌కు నేతలు చేస్తున్న ప్రయత్నాలు ఏంటో ఈ కథనం పూర్తిగా చదివితే అర్థం అవుతుంది.కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. బీఆర్ఎస్ హయాంలో తొలి ఆర్థిక మంత్రిగా కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆర్థిక అనుమతులు ఇచ్చిన ఈటల రాజేందర్ ఈ కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ ముగిసిన నాటి నుండి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన చేసిన వ్యాఖ్యలు అటు పార్టీలోనూ, తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి. కాళేశ్వరం ప్రాజెక్టును ఆయన పూర్తిగా తప్పుబట్టకుండా కొన్ని అంశాలనే వ్యతిరేకిస్తూ మాట్లాడటం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ దశలో ఆయన గులాబీ పార్టీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నారు. ఆ అనుభవంతో ఈటల ప్రాజెక్టు ఉద్దేశం మంచిదే కానీ, నిర్మాణపరంగా లోపాలు జరిగాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తప్పు పట్టేది కాదని, గోదావరి నీళ్లను తెలంగాణకు మళ్లించడం మంచిదని చెప్పారు.అయితే, నిర్మాణం మాత్రం లోపభూయిష్టంగా జరిగిందని, అవినీతి చోటుచేసుకుందని, ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కొన్ని పంపుహౌస్‌లు నీట మునిగాయని, ఇది సాంకేతిక లోపంగా ఈటల అభివర్ణించారు. అయితే, ప్రాజెక్టుపై ఆయనకు ఉన్న అవగాహన, రైతుల సెంటిమెంట్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యాఖ్యలు చేశారని ఈటల మద్దతుదారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తాన్ని వ్యతిరేకిస్తే రైతుల వ్యతిరేకంగా తన వ్యాఖ్యలు మారే అవకాశం ఉందన్న ఆలోచనతో ఆయన జాగ్రత్తగా కాళేశ్వరంపై స్పందించారని



చెబుతున్నారు.కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సహా ఇతర కీలక నేతలు మాత్రం తప్పుబడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కేసీఆర్ ఏటీఎం గా మారిందని, వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బండి సంజయ్ విమర్శిస్తున్నారు. ఇదో మోసపూరిత ప్రాజెక్టు అని, అడుగంటిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, దీనికి నికర జలాలు లేవని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు ఉన్న కారణంగానే ప్రాజెక్టుకు సంబంధించిన పంపుహౌస్‌లు మునిగిపోయాయని బండి సంజయ్ చెప్పారు.ఈ అక్రమాలపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, సీబీఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు శాపంగా ఆయన అభివర్ణించారు. ఇదే రీతిలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వంటి కీలక నేతలు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ అవినీతికి, పాలనా తీరుకు ఈ ప్రాజెక్టును చూపించే లక్ష్యంతో పనిచేస్తున్నారు.గత ప్రభుత్వంలో పని చేసిన సీనియర్ లీడర్ ఈటల రాజేందర్, ప్రస్తుతం బీజేపీలో కీలక నేత. ఈటల చెప్పినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు మంచిదే కానీ, నిర్మాణ లోపాలు, అవినీతి జరిగిందని చెప్పాలా, లేక ప్రాజెక్టు డిజైన్, రూపకల్పన అంతా తప్పని బండి సంజయ్ చెప్పిన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకోవాలా అని కమలం నేతలు తలలు పట్టుకుంటున్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టుపై పార్టీ స్టాండ్ ఏంటన్న చర్చ కమలం పార్టీలో జరుగుతోంది. బీజేపీలో ఉంటే బీజేపీ స్టాండ్ మాట్లాడాలి తప్ప, వ్యక్తిగతం అంటూ ఏం ఉండదని బండి సంజయ్ నర్మగర్భంగా ఈటలను టార్గెట్ చేస్తూ మాట్లాడారన్న చర్చ పార్టీలో సాగుతోంది.తాము కేంద్ర మంత్రులు అయినా, పార్టీ అధ్యక్షులైనా తమ స్టాండ్ ఏదీ మారదని, కాళేశ్వరంపై మోదీ చెప్పిన స్టాండే తమదని బండి చెప్పడం ఈటల వ్యాఖ్యలను ఖండించడమేనని చెబుతున్నారు. అయితే, దీనిపై ఈటల నేరుగా స్పందించకపోయినా ప్రాజెక్టు ఉద్దేశం మంచిదే అయినా, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని, అవినీతి జరిగిందని తన వైఖరిని సమర్థించుకున్నారు. అయితే, ఈటల, బండి సంజయ్ వ్యాఖ్యలతో బీజేపీలో కొంత గందరగోళం ఏర్పడింది. అయితే, బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతలు డ్యామేజ్ కంట్రోల్‌కు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈటల వ్యాఖ్యలు చేసిన వెంటనే బండి సంజయ్ పార్టీ స్టాండ్ ఇదేనంటూ చెబుతూ, ప్రధాని మోదీ కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎం గా మారిందన్న వ్యాఖ్యలను గుర్తు చేశారు. మోదీ చెప్పిన మాటే పార్టీ లైన్ అని గందరగోళానికి తెరవేసే ప్రయత్నం చేశారు. అయితే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నేరుగా స్పందించకపోయినా కాళేశ్వరం రాష్ట్రానికి నష్టం జరిగిందని పలు సందర్భాల్లో పార్టీ వైఖరిని వెల్లడించారు. పార్టీలో ఒకే స్వరం ఉండాలన్న ఉద్దేశంతో బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థించినట్లు కమలం నేతలు చెబుతున్నారు.కమలం నేతల భిన్న వైఖరులు ఇదే రీతిలో చాలా విషయాల్లో బయటపడింది. దీంతో అటు పార్టీ క్యాడర్‌తో పాటు ప్రజల్లో కూడా బీజేపీ స్టాండ్ ఏంటన్న చర్చకు దారితీసిన సందర్భాలు చాలా ఉన్నాయి. అయితే, పార్టీ నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడకుండా, పార్టీ నిర్ణయాల మేరకే మాట్లాడాలన్న సంకేతాలను అధిష్ఠానం త్వరలోనే గట్టిగా పంపే అవకాశం ఉందని ఆ పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు.

## కదలని బొమ్మకు "కవిత"లు చెప్పినా దండగే..!

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు

తీహార్ జైలులో చిప్ప కూడు తిన్నా ఇంకా తెలుసుకోలేదా..?

కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ టీడీపీ పాఠాలతో పైకొచ్చిన వారే

చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు ఉందా..?

కవిత వ్యాఖ్యలపై "బక్కని" ఆగ్రహం

కుంభకోణాల కుటుంబానికి అంతకన్నా ఏం తెలుస్తుంది

బిర్యాని, రొయ్యల పులుసుల గురించి కవిత మాట్లాడితే ఏం లాభం..?

కవిత బిర్యాని స్టోరీపై నిప్పులు చెరిగిన "బక్కని"

హైదరాబాద్, జూన్ 27, భారత దేశంలో ఒక పరిపాలనా దక్షులడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే సభ్యులు బక్కని నర్సింలు విమర్శించారు. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై బక్కని నర్సింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని బక్కని కోరారు. ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం.. మందిది సోమవారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలోముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యాని తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని స్పష్టం చేశారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతోపాటు అదేవిధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. "కదలని బొమ్మకు కవితలు చెప్పినా .. మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని" ఆ విషయం కవిత విషయంలో రూఢీ అవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసిఆర్ కాదా? అని ప్రశ్నించారు. రోజా ఇంటికి కెసిఆర్ ఆయన సతీమణితో పాటు కూతురు కవిత వెళ్లి చాపల పులుసు తినలేదా అని బక్కని ప్రశ్నించారు. ఆంధ్ర పర్యటనలో ఆనాడు చేసిన వాగ్దానాలు హామీలు మరిచిపోయారా ? అని వాటికి సంబంధించిన మీడియా క్లిప్పింగ్స్ తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్‌పై రాజకీయ యుద్ధం

మహబూబ్ నగర్, జూన్ 27, తెలంగాణలో బనకచర్లపై పొలిటికల్ ఫైట్ ఇప్పుడప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ రగడ పీక్స్‌కు చేరుకుంది. రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగుతోందని బీఆర్ఎస్ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. తాము ఈ అంశాన్ని లేవనెత్తే వరకు అసలు ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదని కారు పార్టీ కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తోంది.ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలంగాణ ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మరింతగా తప్పుబడుతోంది. చర్చల అంశాన్ని చూపించి కాంగ్రెస్‌ని ఇరుకునపెట్టేందుకు వ్యూహరచన చేస్తోంది. ఏపీతో చర్చలు జరపడం సరికాదని.. ముందు అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేస్తోంది.అయితే ఈ అంశంలో బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేం దుకు కాంగ్రెస్ కూడా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. గోదావరి ? బనకచర్ల ప్రాజెక్టు మీద అసెంబ్లీలో చర్చకు సిద్ధమా కేసీఆర్..? అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గోదావరిలోకి 3 వేల టీఎంసీలు వెళ్తున్నాయని చెప్పింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు.మరోవైపు గోదావరి?బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల 30న బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామన్న ఉత్తమ్.. గతంలో బీఆర్ఎస్ ఈ ప్రాజెక్ట్‌కు ఎలా సహకరించిందో వివరిస్తామన్నారు. గతంలో ప్రగతిభవన్ వేదికగా ప్రాజెక్టు డిజైన్ అయిందన్నారు.ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్ రెండూ బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో రాజకీయంగా ఎత్తుకుపైఎత్తు వేస్తుండటంతో.. రాబోయే రోజుల్లో ఇది అంశంపై మరింత రగడ ఖాయమనే చర్చ జరుగుతోంది.జల వివాదాలపై ఏపీతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. గొడవలు పెట్టుకోవడం కాదు.. చర్చలే తమకు మొదటి ప్రాధాన్యత అంటున్నారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తానే ఆహ్వానిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్క రోజు కాదు.. అవసరమైతే 4 రోజులైనా కూర్చొని చర్చించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. చర్చలపై విమర్శలు వచ్చినా పట్టించుకోనంటున్నారు. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదు. అలాగని ఎవరి కోసమో తమ హక్కులను వదులుకునేది లేదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు.బనకచర్లపై కేంద్రాన్ని సంప్రదించక ముందే తెలంగాణతో ఏపీ చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేదే కాదన్నారు. ఏపీ ప్రభుత్వ వైఖరి బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారిందన్నారు. చర్చల ద్వారానే నీటి వివాదాల పరిష్కారమవుతాయన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రుల స్థాయిలో చాలా అంశాలపై చర్చించామన్నారు. నీళ్ల పంచాయితీపై జూలై 6,7 తేదీల్లో మళ్లీ ఢిల్లీకి వెళ్తానని రేవంత్ అన్నారు.ఇక బీఆర్ఎస్‌పైనా విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో గెలుపు కోసం గోదావరి నీటిపై రాజకీయం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. అధికారం పోయిన అసహనంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కాళేశ్వరానికి సంబంధం లేదన్నారు. తెలంగాణకు కేసీఆర్, హరీష్‌రావు అన్యాయం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.2 లక్షల కోట్లు కావాలన్నారు రేవంత్.

## ఆటో కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది? హరీష్ రావు

మాజీ మంత్రి హరీష్ రావుని పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి మమ్మల్ని మోసం చేశారు"అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యలను బీఆర్ఎస్ ముందుండి పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంలో హరీష్ రావు గారు మాట్లాడుతూ:కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలే.ఎన్నికల ముందు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామన్న హామీ ఇచ్చి మోసం చేశారు.కానీ



ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాటా మాట్లాడడం లేదు.ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు.ఆటో కార్మికుల కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట తప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది.అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన ప్రశ్నించినది బీఆర్ఎస్.కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. ఆటో కార్మికులకు కేసీఆర్ గారు అండగా ఉంటారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలి. రెండేళ్లుగా ఒక్కో కార్మికుడికి బాకీ పడ్డ రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

# విజయమ్మ ఫోన్ ట్యాపింగ్

హైదరాబాద్, జూన్ 27, తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 1000 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. అందులో జగన్ తల్లి విజయమ్మ ఫోన్ కూడా ట్యాప్ అయినట్టు తెలుస్తోంది. అదే నిజమైతే జగన్ మెడకు మరో ఉచ్చు చిక్కుకోవడం ఖాయమని అంటున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొత్త కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. తొలుత తెలంగాణకే పరిమితమైన ఈ ట్యాపింగ్ ఇష్యూ.. ఇప్పుడు ఏపీనీ తాకింది. రాజకీయ నేతలతోపాటు వ్యాపారవేత్తలు, జడ్జిలు, సినీ ప్రముఖులు, మీడియా (యజమానులు, జర్నలిస్టుల) ఫోన్లు ట్యాపింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మాజీ సీఎం జగన్ తల్లి విజయమ్మ పేరు బలంగా వినిపించింది. ఆమె ఫోన్ ట్యాప్ అయినట్టు అధికారులు గుర్తించారు. వైఎస్ షర్మిల ఫోన్‌తోపాటు విజయమ్మ ఫోన్ ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని అధికారవర్గాలు దాదాపుగా ధృవీకరించినట్టు తెలుస్తోంది.

తెలంగాణలో అధికారం పోయిన తర్వాత ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ధ్వంసం చేశారట అప్పటి అధికారులు. కేవలం దర్యాప్తు అధికారుల వద్ద కేవలం 2023 ఏడాది నవంబర్ నెలకు సంబంధించిన ఆధారాలు మాత్రమే ఉన్నాయి. ఆ జాబితాలో దాదాపు 650 మంది ప్రముఖులు ఉన్నారు. హైకోర్టుకి చెందిన నలుగురు జడ్జీలతోపాటు రాజకీయ నేతలు ఉన్నారు. అధికారుల వద్దనున్న సమాచారం ఆధారంగా వారిని పిలిచి స్టేట్‌మెంట్ తీసుకుంటున్నారు. ఈ లెక్కన వారిని సాక్షులుగా మాత్రమే విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావు సిట్ టీమ్‌కు సహకరించలేదని తెలుస్తోంది. వీరికి మావోయిస్టులతో సంబంధాలు ఉన్నట్లు ఎస్ఐబీ టీమ్ .. ఓ నివేదికను రివ్యూ కమిటీకి పంపిందట. ఆ కమిటీ ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు అధికారుల విచారణలో తేలింది. అందులో భాగంగానే సాక్షుల స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తున్నారు. ట్యాపింగ్ సమయంలో ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. అందులో భాగంగానే టీడీపీ కీలక నేతలు, షర్మిల, విజయమ్మ ఫోన్లు సైతం ట్యాప్ అయినట్టు తెలుస్తోంది. షర్మిల, విజయమ్మ ఎవరితో మాట్లాడుతున్నారు? అనే విషయాలను వైసీపీ కీలక నేత ద్వారా ఏపీ ప్రభుత్వ పెద్దలకు సమాచారం వెళ్లినట్టు సిట్ గుర్తించింది. ఈ క్రమంలో ఏపీకి చెందిన నేతల స్టేట్‌మెంట్లను రికార్డు చేయాలని భావిస్తోందట సిట్. షర్మిల ఫోన్ దాదాపు 45 రోజులు ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. జగన్-షర్మిలకు గ్యాప్ సమయంలో కూతురు వైపు విజయమ్మ మొగ్గుచూపారు. మొత్తానికి తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌లో జగన్ కూడా ఇరుక్కుపోయినట్టు కనిపిస్తున్నారు. రేపటి రోజున ఇంకెన్ని కొత్త విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

## పెద్దపల్లి జిల్లాలో ఆర్ఓబి మరమ్మత్తు పనులతో నిలిచిపోయిన పలు రైళ్ళు....

ఇక్కట్ల పాలైన ప్రయాణికులు


పెద్దపల్లిజూన్ 27, పెద్దపల్లిలోని కునారం రైల్వే బ్రిడ్జి పనుల మరమ్మత్తులతో బల్లార్షా, కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దపల్లి శివారులో నిర్మాణం చేపడుతున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి ఉపయోగించే ఇనుప గార్డర్లు క్రాక్ ఇచ్చి బిడ్జి కొంత భాగం కిందికి వంగిపోయింది. రైల్వే పనులు నిర్వహిస్తున్న సిబ్బంది రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు గంటపాటు విద్యుత్ సరఫరాను నిలిపి వేసి బ్రిడ్జి నిర్మాణ పనులకు అనుమతి ఇచ్చారు. కుంగిపోయిన భాగం ఎంతకు పైకి లేవకపోవడంతో గంటల తరబడి రైల్వే ట్రాక్ పై ట్రైన్లు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పెద్దపల్లి సమీపంలోని రాఘవపూర్, కొలనూరు, ఓదెల, జమ్మికుంట మ, ఉప్పల్ రైల్వే స్టేషన్లలో పలు రైళ్ళు నిలిచిపోయాయి. భాగ్యనగర్, ఇంటర్సిటీ, సంపర్ క్రాంతి తదితర ట్రైన్లు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి రైళ్లలో అవస్థలు పడుతున్నారు. రైల్వే ట్రాక్ లకు సమీపంలో రోడ్డు మార్గం ఉన్న చోట్ల ప్రయాణికులు ట్రైన్ వదిలేసి నడుస్తూ వచ్చి బస్సుల కోసం రోడ్లపై ఎదురుచూశారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు తక్షణమే మరమ్మత్తులు పూర్తిచేసి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## గుజరాత్ జగన్నాథుడి రథయాత్ర సందర్భంగా వేడుకల్లో అపశృతి

జనసమూహాన్ని చూసి బీభత్సం సృష్టించిన ఏనుగు.. పలువ్వురు భక్తులకు గాయలు

గుజరాత్ జూన్ 27జగన్నాథుడి రథయాత్ర సందర్భంగా ఇవాళ పలు ప్రధాన నగరాల్లో జగన్నాథుడి రథయాత్రకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో గుజరాత్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది.గుజరాత్‌లోని గోల్‌వాడ వద్ద జగన్నాథుడి రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రథయాత్ర కోసం తీసుకొచ్చిన ఓ ఏనుగు జనసమూహాన్ని చూసి బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లింది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించుకునేందుకు ఎక్కడివారు అక్కడ పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆ ఏనుగును అదుపు చేశారు. తొక్కిసలాటలో గాయపడిన భక్తులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

# చంద్రబాబు వ్యాఖ్యలు..విశ్వాసం పెంచేందుకేనా



విజయవాడ, జూన్ 27, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫుల్లు కాన్ఫిడెన్స్ లో ఉన్నారు. ఆయన ఎక్కడకు వెళ్లినా ఒక మాట మాత్రం ఖచ్చితంగా చెబుతున్నారు. మళ్లీ ఆ భూతాన్ని రానివ్వనంటూ వివిధ వర్గాల వారికి హామీ ఇస్తున్నారు. అంటే జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కారని చంద్రబాబు ఫిక్స్ అయినట్లే కనిపిస్తుంది. తాజాగా ఫిక్కీ సమావేశంలోనూ జగన్ పేరు ఎత్తకుండా ఆ భూతాన్ని మళ్లీ రానివ్వనని, నాది హామీ అంటూ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. కొత్త రాష్ట్రంలోనూ, నూతన రాజధానిలోనూ పెట్టుబడులు సమకూరాలంటే ఖచ్చితంగా అలాంటి హామీ ఇవ్వాల్సిందేనని, అందుకే చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండ ఉండి ఉండవచ్చు అన్న విశ్లేషణలు వినపడుతున్నాయి.. రాకుండా అడ్డుకోవడానికి చంద్రబాబు వల్ల సాధ్యం కాదు. కాకపోవచ్చు కూడా. అధికార పార్టీ అది ఏదైనా.. వైసీపీ అయినా టీడీపీ అయినా మరొకటి అయినా ప్రజలు మార్పు కోరుకుంటారు. రానివ్వకుండా ఉండేది ఓటర్లు మాత్రమేనని వైసీపీ నేతలు అంటున్నారు. చంద్రబాబు చేసే పనులను ప్రజలు గమనిస్తున్నారని, ఏడాదిలోనే ఒక ప్రభుత్వంపై ఇంతటి వ్యతిరేకత వ్యక్తమవ్వడం ఎక్కడా చూడాలేదని వైఎస్ జగన్ సాక్షాత్తూ వ్యాఖ్యానించారు. అధికార పార్టీపై సహజంగా వ్యతిరేకత ఉంటుంది. ఎంత మంచి చేసినా కొందరికే అందుతుంది. మిగిలిన వారిలో అసంతృప్తి రగులుతుంది. మరొకవైపు ఎమ్మెల్యేలపై పెరిగే అసంతృప్తి ఎన్నికల సమయానికి కాని తెలియదు.. వైసీపీ అధినేత జగన్ కూడా ఆ అసంతృప్తిని గమనించి చాలా మంది ఎమ్మెల్యేలను మొన్నటి ఎన్నికల్లో నియోజకవర్గాలనే మార్చారు. మంత్రులను కూడా వదిలిపెట్టకుండా షిఫ్ట్ చేసేశారు. అయినా అలా మార్చిన వారిలో ఎవరూ గెలవకపోవడం ఇక్కడ చూడాలి. ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును కూడా ప్రజలు బేరీజు వేసుకుంటారు. ఏపీ ఎన్నికలు పార్లమెంటు, అసెంబ్లీ ఒకేసారి జరుగుతాయి కాబట్టి తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం పనితీరు ప్రభావం కూడా కొంత పడుతుంది. అది అడ్వాంటేజిగా మరుతుందా? లేక అదే ఇబ్బందిగా తలెత్తుతుందా? అన్నది ఫలితాల తర్వాత మాత్రమే తేలుతుంది. అంతే కాని నేతల చేతుల్లో ఒకరి గెలుపును అడ్డుకోవడమంటే ఇప్పటికీ కొందరే దశాబ్దాల నుంచి ముఖ్యమంత్రులుగా చెలామణి అయ్యేవారు. తమిళనాడు వంటి రాష్ట్రంలో బీజేపీ ఇప్పటి వరకూ కాలుమోపకపోవడాన్ని కూడా ఉదహరిస్తున్నారు. అది ఎన్ని ట్రిక్కులు ప్లే చేసినా చివరకు తమిళనాడు విషయానికి వచ్చేసరికి రాజకీయంగా ఇబ్బంది పడుతుంది. అక్కడ పొత్తులు కూడా పనిచేయడం లేదు. తెలంగాణలోనూ సుదీర్ఘకాలం నుంచి చేస్తున్న పోరాటం విజయం వైపు నడవలేదు. మహారాష్ట్రలో ఒకసారి బీజేపీని కూడా కాదని అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రజలు పట్టం కట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అందుకే నేతల చేతుల్లో ఒకరి గెలుపు ఆపడం సాధ్యపడదని, అయితే ఆ మాత్రం నమ్మకం లేకపోతే ముందుకు వెళ్లలేక అలా చెప్పుకుంటూ వెళతారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మూడు పార్టీలు కలిసినా విజయం సాధిస్తాయన్న నమ్మకం ఉండదు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత మూడు పార్టీలపై పడుతుంది. నిరుద్యోగులకు అనలైన పండగ అందరూ కార్యకర్తలకు... తెలంగాణలో వరసగా రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి కూడా తమదే విజయమని కేసీఆర్ ధీమాగా ఉన్నారు. తానే శాశ్వత ముఖ్యమంత్రి భ్రమించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను పెద్దగా మార్పు చేయకుండానే ఎన్నికలకు వెళ్లి చేతులు కాల్చుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇక కార్యకర్తలకు అందరికీ న్యాయం జరగదు. ఏ పార్టీ అయినా కొందరికే వారి అవసరాలను తీర్చగలుగుతుంది. స్థానిక ఎమ్మెల్యేలు కూడా వేల సంఖ్యలో ఉన్న ముఖ్యమైన కార్యకర్తలను మెప్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. అందుకే కార్యకర్తలు కూడా ప్రతి ఎన్నికల్లో తమ వైఖరిని మార్చుకుంటారన్న రాజకీయ విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరి భూతాన్ని రానివ్వనన్న ధైర్యం చంద్రబాబు లో రావడానికి కారణమేంటో మాత్రం తెలియదు.

## లడ్డులో కెమికల్ తో కూడిన ఆయిల్

### తేల్చి చెప్పిన దర్యాప్తు బృందం



తిరుమల, జూన్ 27, టీటీడీ లడ్డూ వివాదం ఒక కొలిక్కి వచ్చేలా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డులో జంతు కొవ్వు కలిపారని సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో ఇది పెను వివాదానికి దారి తీసింది. దీంతో సుప్రీంకోర్టు స్పందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. గత కొద్ది నెలలుగా ఈ బృందం తిరుమల కేంద్రంగా విచారణ చేపట్టింది. లడ్డు వివాదానికి సంబంధించి విచారణ ఒక కొలిక్కి తెచ్చే ప్రయత్నం జరిగింది. అయితే శ్రీవారి లడ్డు తయారీకే కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో సైతం ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం కోర్టుకు నివేదించడం విశేషం. కొద్ది రోజులుగా సిబిఐ అధికారి నేతృత్వంలో ఈ విచారణ కొనసాగుతోంది. అయితే ఇటీవల విచారణ నివేదికను హైకోర్టుకు అందించింది ఈ బృందం. తిరుమల తో పాటు కాణిపాకం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, విజయవాడ, కనకదుర్గ, ద్వారకాతిరుమల, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయాల్లో ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని తమ దర్యాప్తులో తేలినట్లు సిబిఐ అడ్వకేట్ హైకోర్టుకు నివేదించారు. అయితే ఇది కల్తీ నెయ్యి అనడం కంటే ఆవు నెయ్యి పేరుతో పామాయిల్ లో కెమికల్స్ కలిపి ఆవు నెయ్యిల కనబడేలా, సువాసన వచ్చేలా చేసి ప్రసాదాలకు సరఫరా చేశారని కోర్టుకు నివేదించారు. దీంతో జంతువు అనే పదం రాకుండా.. పామాయిల్ అని నివేదించడం ఈ కేసులో కీలక పరిణామంగా భావిస్తున్నారు. భక్తుల ఆందోళన తిరుమలలోతయారీకి వినియోగించే నెయ్యిలో జంతువు కలిసిందనే వార్త యావత్ ప్రపంచంలో ఉన్న శ్రీవారి భక్తులను కలచివేసింది. అయితే దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. రాజకీయ దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం తిరుమలలో జంతువు కలిపారని ఆరోపిస్తున్నారని.. నిష్పక్షపాత విచారణ జరగాలని టీటీడీ పూర్వపు అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం దర్యాప్తు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక బృందాన్ని నియమించింది. దీనికి సిబిఐ అధికారి నేతృత్వం వహిస్తున్నారు. అయితే ఇప్పటికే దీనికి సంబంధించి చాలా మంది అరెస్టులు కూడా జరిగాయి. అయితే ఇప్పుడు కేసు తుది దశకు చేరుకుంటోంది. నెయ్యిలో కల్తీ అయితే జరిగిందని అది పామాయిల్ తో కూడిన కెమికల్ అని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కానీ అసలు విషయం పై క్లారిటీ రానుంది కొద్దిరోజుల్లో.. అంతవరకు వెయిట్ చేయక తప్పదు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

అనకాపల్లి,అనకాపల్లి జిల్లా కశింకోట(మం)ఉగ్గిన పాలెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఆగి ఉన్న లారీని అదుపుతప్పిన కూరగాయల వ్యాన్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్,మహిళ మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే గాయపడిన వారిని అనకాపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కసింకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫేస్టో

### కొత్త ప్లాన్ లతో జగన్ వ్యూహాలు

విజయవాడ, జూన్ 27,వైసీపీ అధినేత వైఎస్ జగన్ మానసికంగా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. తనను జైలుకు పంపడానికి కూటమి ప్రభుత్వం రెడీ అవుతుందని భావిస్తున్నారు. అందుకోసమే ఐదు వారాల పాటు ఉద్యమ కార్యాచరణను ప్లాన్ చేశారు. నేతలను నియోజకవర్గాలలో యాక్టివ్ చేయడానికి సిద్ధం చేస్తున్నారు. ఇకపై తన పర్యటనలపై కూడా ఆంక్షలు ఖచ్చితంగా ఉంటాయని భావించిన జగన్ నియోజకవర్గాల్లోనే జనం వద్దకు నేతలను పంపి వారిని నాలుగేళ్ల ముందే ఎన్నికలకు సిద్ధం చేయాలని రెడీ అవుతున్నారు. అయితే నాలుగేళ్ల ముందు నుంచి నేతలు ఏ మేరకు గ్రౌండ్ లెవెల్ లోకి కాలు మోపుతారన్నది మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. జగన్ వస్తే తప్ప నేతలు కదలని పరిస్థితులున్నాయి.ఒకవైపు మద్యం కేసు, మరొక వైపు సింగయ్య మృతి కేసు ఇలా వరస కేసులు జగన్ ను చుట్టుముట్టేలా కనపడుతున్నాయి. మద్యం కేసులో ఇప్పటికే తొమ్మిది మందిని అరెస్ట్ చేసిన స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం మోహిత్ రెడ్డిని విచారించనుంది. ఆ తర్వాత మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయి. చివారఖరుగా జగన్ వైపు సిట్ చూసే అవకాశముందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మరొక వైపు ఇదే కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా ఈ కేసును సీరియస్ గా తీసుకుని మద్యం కుంభకోణం ద్వారా అందిన నిధులను మనీలాండరింగ్ చేసినట్లు కూడా ఈడీ తన కోణంలో దర్యాప్తు చేస్తుంది. మద్యం కుంభకోణంలో వచ్చిన నగదును కొంత భాగం మొన్నటి ఎన్నికలకు వినియోగించారని సిట్ దర్యాప్తులో వెల్లడయింది. నేతలను అరెస్ట్ చేసినంత మాత్రాన పార్టీ బలహీనం కాదు. అదే పార్టీ అధినేత ను కేసుల్లో ఇరికిస్తే నేతల నుంచి క్యాడర్ వరకూ భయపడే అవకాశముందని భావించి త్వరలోనే జగన్ అరెస్ట్ జరగవచ్చన్న ప్రచారం ఏపీ వ్యాప్తంగా చర్చజరుగుతుంది. దీంతో పాటు జగన్ కూడా అరెస్ట్ కావడానికి మానసికంగా సిద్ధంగానే ఉన్నారు. అందుకే ప్రతి సమావేశంలో అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే మూడు నాలుగు నెలల తర్వాత బెయిల్ పై బయటకు వస్తామని, భయపడేది లేదని చెబుతుండటం ఇందుకు అద్దం పడుతుంది. అందుకే జగన్ కూటమి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంలో చంద్రబాబు సర్కార్ పై నేరుగా ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమయ్యారని కనపడుతుంది. దాదాపు నలభై రోజుల పాటు సాగే రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫేస్టో తర్వాత మరొక కార్యక్రమంతో జనం ముందుకు వెళ్లాలని జగన్ టీం ప్లాన్ చేసుకున్నట్లు కనపడుతుంది. అందుకోసం వరసగా ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ వారికి మద్దతుగా ఒకదాని వెంట మరొకటి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు కనపడుతుంది. ఇప్పటికే జగన్ టీం దీనికిసంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఒకవేళ తాను జైలుకు వెళ్లినా నేతలు ఆ కార్యక్రమాలను అమలు చేసేలా ప్లాన్ చే?యాలని ముఖ్య నేతలకు జగన్ ఇప్పటికే సూచించినట్లు తెలిసింది. ఏడాది ముందు నుంచే పదకొండు సీట్లు వచ్చినా క్యాడర్ లో నీరసం ఆవరించకుండా వివిధ పర్యటనలు చేస్తున్న జగన్ పార్టీకి ఊపు తేవడమే కాకుండా ప్రాణం పోయడానికి మరి తాజా కార్యక్రమాలు ఏ మేరకు పనిచేస్తాయన్నది వేచి చూడాలి.

## కర్నూలులో రిలయన్స్ భారీ పరిశ్రమ

కర్నూలు, జూన్ 27, కర్నూలు వద్ద భారీ పరిశ్రమ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.1,622 కోట్లతో శీతలపానీయాల పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. పరిశ్రమ ఏర్పాటుతో 1200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఎస్ఐపీబీ సమావేశంలో ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఓర్వకల్లు ఏపీఐఐసీ ల్యాండ్ లో పరిశ్రమ ఏర్పాటు చేస్తారు. ఎకరాకు రూ.30 లక్షల చొప్పున ప్లాంటుకు 80 ఎకరాలు కేటాయిస్తారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 ప్రకారం ప్రోత్సాహకాలు అందిస్తారు. 2026 డిసెంబర్ లోగా ఉత్పత్తి ప్రారంభించాలని రిలయన్స్ సంస్థకు గడువు విధించారు. తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ ఛైర్మన్, ఎండీకి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ప్రాజెక్ట్ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తారు. ఈ యూనిట్‌లో ప్యాకేజ్డ్ కార్బొనేటెడ్ శీతల పానీయాలు (సాఫ్ట్ డ్రింక్స్) , ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ వంటివి తయారు చేస్తారు. ఈ యూనిట్‌లో బాట్లింగ్ లైన్, వేర్‌హౌసింగ్, వాటర్ ట్రీట్‌మెంట్ సౌకర్యం, అడ్మినిస్ట్రేటివ్ భవనాలు ఉంటాయి.రిలయన్స్ 2022లో రూ. 22 కోట్లకు కాంపా కోలా బ్రాండ్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ బ్రాండ్ 1970, 1980లలో భారతదేశంలో ప్రముఖ శీతల పానీయ బ్రాండ్‌గా ఉండేది. దీనిని "న్యూ ఇండియా" కోసం సమకాలీన రూపంలో తిరిగి ప్రవేశపెట్టాలని రిలయన్స్ నిర్ణయించు కుదం?. కర్నూలు ప్లాంట్ రిలయన్స్ ఫాస్ట్-మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ విభాగంలో భాగంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇది దేశీయ బ్రాండ్‌లను ప్రోత్సహించడం, భారతీయ వినియోగదారులకు సరసమైన ధరలలో అధిక నాణ్యత ఉత్పత్తులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శీతల పానీయాల (సాఫ్ట్ డ్రింక్స్) , ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తులను తయారు చేస్తుంది. కాంపా కోలా కాంపా లెమన్ , కాంపా ఆరెంజ్ , పవర్ అప్ , సుర్ వాటర్ వంటి ఉత్పత్తులు ఉన్నాయి. ఈ బ్రాండ్ నినాదంతో స్థానిక వినియోగదారులను ఆకర్షించేలా సిద్ధం చేశారు. ఈ ఉత్పత్తులు కోకా-కోలా, పెప్సీ వంటి అంతర్జాతీయ బ్రాండ్‌లతో పోటీపడేందుకు సిద్దం చేస్తున్నారు. ఈ ప్లాంట్ కర్నూలు జిల్లాలో పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు స్థానిక వ్యాపారులకు, సరఫరాదారులకు అవకాశాలను కల్పిస్తుంది. రిలయన్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఇతర పెట్టుబడులను కూడా ప్రకటించింది, ఇందులో రూ. 65,000 కోట్లతో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటు ఉంది, దీనిలో మొదటి ప్లాంట్ ప్రకాశం జిల్లాలోని కనిగిరిలో ప్రారంభించారు.

## అఖండ గోదావరి ప్రాజెక్ట్ అంటే ఏంటీ

రాజమండ్రి, జూన్ 27,2027 గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రిని డెవలప్ చేసేందుకు దాదాపు 95 కోట్లతో టూరిజం శాఖ అభివృద్ధి పనులు చేపట్టింది. దీనికి కేంద్ర సహాయం కూడా లభిస్తోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా రాజమండ్రిలో దీనికి శంకుస్థాపన చేశారు. ఇంతకూ అఖండ గోదారి ప్రాజెక్టు అంటే ఏమిటి? రాజమండ్రిలో ఏ ఏ ప్రాంతాల అభివృద్ధి చేస్తారు..రాజమండ్రిలోని గోదావరి తీరానికి పుష్కర్ ఘాట్ అనేది ఒక ఐకాన్ గా మారిపోయింది. ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమమైనా పుష్కర్ ఘాట్ లోనే జరగుతోంది. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రాజమండ్రి పుష్కర్ ఘాట్ శాశ్వత ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చనున్నారు.చారిత్రక నగరంగా పేరొందిన రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెన పునర్నిర్మించనున్నారు.దీన్ని ఒక మల్టీ ఫంక్షనల్ టూరిస్ట్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ క్రమంలో చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు వేదికగా దీన్ని మార్చేస్తారు. 2.7 కి.మీల పొడవైన వంతెనపై ఒక్కొక్కటి 48 మీటర్ల విస్తీర్ణంలో 57 స్పాన్‌లు ఉన్నాయి.. వీటిలో 18 స్పాన్‌లను అభివృద్ధి చేస్తారు.

హేవలాక్ వంతెన ప్రాంతంలో జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హాలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నారు.100 మీటర్ల విస్తీర్ణంలో ఆకర్షణీయమైన జలపాతాలు, వాటర్ స్ప్రేలు, నీటి మీద తేలుతూ ప్రయాణించేలా వినూత్నమైన క్యాస్కేడింగ్ ఫౌంటెన్ డిజైన్లు, లైట్ అండ్ సౌండ్ షోలు ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటకులకు మధురమైన అనుభూతిని కల్పించనున్నారు.
విదేశాల తరహా గాజు వంతెన:100 మీటర్ల గాజు వంతెన ఏర్పాటు చేసి పర్యాటకులకు పగిలిన గాజుపై నడిచే అనుభూతిని అందించనున్నట్టు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పర్యాటకుల భద్రతతో పాటు వారు మంచి అనుభూతికి లోనయ్యేలా గాజు వంతెనను తీర్చిదిద్దనున్నారు

ట్రెజర్ హంట్స్, వీడియో గేమ్ లు, ఇంటరాక్టివ్ ఫన్ వంటి కార్యక్రమాలతో అన్ని వయస్సుల వారు ఆనందంగా గడిపేలా 100-మీటర్లలో గేమింగ్ జోన్ ఏర్పాటు చేయనున్నారు. కుటుంబం, స్నేహితులతో సరదాగా గడిపులా, కొత్త నైపుణ్యాలు నేర్చుకునేలా దీన్ని తీర్చిదిద్దనున్నట్టు దుర్గేష్ అన్నారు.

భారతదేశ అంతరిక్ష విజయాల నుంచి ప్రేరణ పొందిన అంతరిక్ష పరిశోధన నేపథ్య ప్రాంతంగా ప్లానిటోరియం స్పేస్ థీమ్ ఉండనుంది. తద్వారా సందర్శకులు సున్నా గురుత్వాకర్షణను అనుభూతి పొందడం, నక్షత్రరాశులను అన్వేషించడం, విశ్వం గురించి తెలుసుకోవడం వంటి అంశాలు నేర్చుకునేందుకు వీలు కలుగుతుంది. అంతేగాక అంతరిక్ష ఔత్సాహికులకు ఇది విద్యాపరమైన జ్ఞానాన్ని అందించేందుకు అవకాశం ఉంది .

అర్బన్ హ్యాట్ క్రాఫ్ట్ బజార్ : ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పేలా రంగు రంగులతో కూడిన సుమారు 100 స్టాల్స్ తో క్రాఫ్ట్ బజార్ ఏర్పాటు చేయనున్నాం. తద్వారా పర్యాటకులకు స్థానిక కళలు, హస్తకళలు, సాంప్రదాయ వంటకాలు, సంగీతంతోపాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపేలా మరుపురాని వినోదం అందించనున్నారు

హ్యాంగింగ్ గార్డెన్స్: వివిధ రకాల వృక్ష జాతులను ప్రదర్శించే కడియం నర్సరీల నుంచి ప్రేరణ పొంది హ్యాంగింగ్ గార్డెన్స్ ను ఏర్పాటు చేయనున్నట్టు పర్యాటక మంత్రి దుర్గేష్ అన్నారు. తద్వారా సందర్శకులు బొటానికల్ నైపుణ్యాలను అన్వేషించడంతోపాటు ఉద్యానవనాల పెంపకం గురించి తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుంది. అంతేగాక ప్రకృతితో పర్యాటకులు మమేకం అవుతారు.

హాలోగ్రామ్ సాంకేతికతను ఉపయోగించి వన్యప్రాణులను ప్రదర్శించే విధంగా హాలోగ్రామ్ జూను ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల వందల జంతుజాతులను వర్చువల్ విధానంలో చూసేలా, సంభాషించేలా అనుభూతిని అందిస్తుంది. జీవుల పరిణామ క్రమం, జంతువులు సజీవంగా ఉన్నట్లు ప్రతిబింబించేలా జూ ఏర్పాటు కానుంది.

టైమ్ ట్రావెల్:సమయ ప్రయాణాన్ని అన్వేషించేలా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఎఐ-ఆధారిత థీమ్ ను సందర్శకులకు అందుబాటులోకి రానుంది. తద్వారా పర్యాటకులు భవిష్యత్ కాలాన్ని సందర్శించేలా, విభిన్న కాలాల్లో ప్రయాణం చేస్తున్నట్లు అనుభూతి కలిగించేలా ఏర్పాట్లు చేయనున్నారు.

రైల్ మ్యూజియం:

సందర్శకులకు భారతీయ రైల్వే చరిత్రను తెలిపేలా రైల్ మ్యూజియం అందుబాటులోకి తీసుకురానున్నారు. తద్వారా రైల్వే ప్రాముఖ్యత, రైల్ ప్రయాణం, సాంకేతిక పురోగతితో రైల్వేలో వచ్చిన పురోగతి, సాంస్కృతిక చరిత్రను తెలుసుకోవచ్చును.

అక్వేరియం టన్నెల్:

అక్వేరియం టన్నెల్ ఏర్పాటు ద్వారా సందర్శకులు పారదర్శకంగా ఉండే టన్నెల్ గుండా ప్రయాణించి లైటింగ్, సౌండ్ తో కూడిన నిర్మలమైన వాతావరణంలో సముద్ర జీవనాన్ని అనుభూతి చెందేందుకు చర్యలు తీసుకోనున్నారు థీమాటిక్ జోన్‌లకు ఆనుకుని సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను అందించేలా 10 బఫర్ స్పేస్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అందులో ప్రధానంగా ప్రతి బఫర్ జోన్ లో 10 స్టాల్స్ తో ఉండేలా 5 ప్రత్యేకమైన ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తారు.

## సైకిల్ యాత్రికుడి భారతదేశ యాత్ర గుంటూరులో ప్రవేశం....

### కడప నుంచి కాశ్మీర్ దాకా సైకిల్ యాత్ర దిగ్విజయంగా జరగాలి...

అమరావతి:పచ్చని భూమిని కాపాడుకుంటూ చెట్లని చిన్ననాటి నుంచే నాటుతూ వాతావరణం లో కాలుష్యాన్ని నిర్మూలించాలని కడప జిల్లాకు చెందిన కోటా కార్తీక్ అనే డిగ్రీ చదివే విద్యార్థి మరియు సైకిల్ పై భారతదేశ యాత్రలో భాగంగా గుంటూరు వచ్చారు. సేవ్ ఎర్త్ సేవ్ ట్రీస్ భూమిని కాపాడుకుందాం - చెట్లని నాటుదాం అనే కార్యక్రమం స్ఫూర్తితో దారిలో చెట్లు నాటుతూ కాలుష్య రహిత భారతదేశం నిర్మాణం జరగాలని ఆయన కాంక్షిస్తూ దేశ పర్యటనలో భాగంగా గుంటూరు వచ్చిన సందర్భంలో తెదేపా నేత, బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ ని కలిశారు. బ్రాహ్మణ చైతన్య వేదిక, చాణిక్య ఫ్రెండ్ సర్కిల్ వారు సైకిల్ యాత్రకు సంఘీభావం తెలియజేశారు. అతనికి భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి ఆయన్ను గుంటూరు నుంచి సిరిపురపు శ్రీధర్ జెండా ఊపి అతని యాత్రను తిరిగి ప్రారంభం చేశారు. సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నేటి యువతకు కార్తీక్ స్ఫూర్తిగా నిలవాలని చిన్న వయసులోనే భూమిని కాపాడటం చెట్లను నాటాలి కాలుష్యాన్ని తగ్గించాలి అనే ఉద్దేశం యువకుల్లా రావడం అభినందన్న దగ్గ విషయమని, నేటి యువకులు చదువులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలతో పాటు భూమ్మీద సామాజిక సమతుల్యత ఎలా చేయాలి అనేది కూడా గ్రహించాలని , ఈ యువకునికి సోషల్ మీడియాలో దాదాపు రెండు లక్షల మంది ఫాలోయర్స్ ఉన్నారని, ఈ యువకుడు కడప నుంచి కాశ్మీర్ వరకు జరిపే ప్రయాణం దిగ్విజయంగా జరగాలని ప్రతి గ్రామం పట్టణం నగరాల్లో ఈ యువకుడికి సంఘీభావం తెలియజేయాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుమూరు ఫణి, ఎండపల్లి శబరి, ఫణి, నాగరాజు, వడ్లమూడి రాజా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డయాబెటిస్‌పై ఇవన్నీ అపోహలు మాత్రమే, నిజమని నమ్మొద్దు




డయాబెటిస్.. ఈ దీర్ఘకాలిక వ్యాధి బారిన పడితే దీన్ని వదిలించుకోవడం చాలా కష్టం. ఈ మధ్య చాలా మంది మధుమేహం బారిన పడుతున్నారు. దీన్ని నియంత్రణలో ఉంచుకోవడానికి రోగులు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. జీవితాంతం తీవ్ర ఇబ్బంది పెట్టే ఈ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలంటే ముందుగానే దీని గురించి అవగాహన పెంచుకోవాలి. అలాగే ఈ వ్యాధి పట్ల నెలకొన్న అపోహల గురించి తెలుసుకోవడం కూడా ముఖ్యమే. మరి ఈ అపోహలేవో ఇప్పుడు తెలుసుకుందాం. చక్కెర తినకపోతే డయాబెటిస్ రాదు! అధిక చక్కెర తీసుకోవడం హానికరం కానీ ఇది డయాబెటిస్ కు దారి తీసే ఏకైక కారణం అని చెప్పడం తప్పు. టైప్ 1 మధుమేహం జెనిటిక్స్, ఇతర కారకాల వల్ల వస్తుంది. టైప్ – 2 మధుమేహం పేలవమైన లైఫ్ స్టైల్ వల్ల వస్తుంది. కేలరీలు అధికంగా ఉండే ఆహారం బరువు పెరగడానికి కారణం అవుతుంది. అధిక బరువు ఉండడం వల్ల టైప్ – 2 మధుమేహం వచ్చే అవకాశం పెరుగుతుంది ఇండియన్ టాయిలెట్ యూ వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి?ఇండియన్ టాయిలెట్ యూ వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి? మధుమేహం వస్తే ప్రాణాలేం పోవు! అలాగే మధుమేహం ప్రాణాంతకం కాదనే ఓ అపోహ ఉంటుంది. కానీ ఏ రకమైన మధుమేహం అయినా సరిగా నియంత్రణలో ఉంచుకోకపోతే ప్రాణాలకే ముప్పు రావచ్చు. ఆయుష్షు తగ్గి జీవితం నరకంగా మారవచ్చు. లావుగా ఉన్న వాళ్లకే డయాబెటిస్ వస్తుంది! లావుగా ఉన్న వాళ్లకి డయాబెటిస్ ఎక్కువగా వస్తుందని అనుకుంటారు. కానీ సన్నగా ఉన్న వారు కూడా చక్కెర వ్యాధి బారిన పడతారు ఊబకాయం అనేది టైప్ – 2కి లేదా ఇతర డయాబెటిస్ కు ప్రత్యక్ష కారణం కాదు. కానీ ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే సరైన బరువును మెయింటైన్ చేయాలి. అలాగే తప్పనిసరిగా వ్యాయామం చేస్తే మంచిది. సరైన వ్యాయామం, సరైన ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చు. వైద్యుల సూచన మేరకు మధుమేహ వ్యాధి గ్రస్తులు పలు రకాల పండ్లను తినొచ్చు. డయాబెటిస్ ఉన్న వాళ్లు వ్యాయామం చేయకూడదు! అన్ని రకాల మధుమేహం ఒకటేనని చాలా మంది భావిస్తారు. అన్నిటికీ ఒకే చికిత్స అని అనుకుంటారు. కానీ అది తప్పు. ఇక టైప్ 1, టైప్ 2, గెస్టేషనల్ డయాబెటిస్ వంటి రకరకాల మధుమేహ వ్యాధులు చాలా మందిని ప్రపంచ వ్యాప్తంగా వేధిస్తున్నాయి. టైప్ – 2 డయాబెటిస్ మన దేశంలో చాలా కామన్ అయిపోయింది. ఎక్కువ మంది ఈ వ్యాధతోనే బాధపడుతున్నారు. వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు..వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు.. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. కచ్చితత్వానికి, విశ్వసనీయతకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. ః్నీశ్రీటబనిఎ ఎవశ్రీబీణబీ ఈ వ్యాసానికి సంబంధించిన ఏ విషయాన్నీ నిర్ధారించడంలేదు. ఈ వ్యాసం ఉద్దేశం సమాచారం అందించడం మాత్రమే. ఏదైనా పాటించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోగలరు.

## ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడు ఈ తప్పులు చేయకండి...లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది...



జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి. చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్ళీ ఆ తప్పులు చేయకండి. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! తడి జుట్టు దువ్వడం చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి. బన్ ఆర్ పోనీటైల్ చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది. ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి! జుట్టు రుద్దడం తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి. హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు. జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి. తడి జుట్టుతో నిద్రపోకూడదు చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు. అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది. తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉందని నిర్ధారించుకోండి.

## ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!

ఒత్తిడి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని మనందరికీ తెలుసు. అయితే ఇది జుట్టు రాలే సమస్యలను కూడా కలిగిస్తుందని మీకు తెలుసా? సాధారణంగా, జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ సాధారణ సమస్య. ప్రతి ఒక్కరూ కొన్నిసార్లు ఒత్తిడికి గురికావడం సాధారణం, అది పని లేదా కుటుంబం. ఆ సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రయత్నించండి. అవును, ఒత్తిడి మీ మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది లేదా మీ నిద్ర విధానాలను ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి మీ జుట్టు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! మీరు జుట్టు రాలడం సమస్యను ఎదుర్కొంటుంటే, జుట్టును తిరిగి పెంచడంలో మీకు సహాయపడే కొన్ని హోం రెమెడీస్ ఇక్కడ ఉన్నాయి. ఒత్తిడి వల్ల వచ్చే జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు తిరిగి పెరగాలంటే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకోండి. ఒత్తిడి మరియు జుట్టు నష్టం జుట్టు రాలడం అనేది అనేక విధాలుగా ఒత్తిడికి సంబంధించినదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. ఒత్తిడిఅనే పరిస్థితిని కలిగిస్తుంది. ఇది ఒక రకమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. ఇది చాలా నెలలు జుట్టు రాలడానికి దారితీస్తుంది. అలోపేసియా అరేటా అలోపేసియా అరేటా అనేది తలపై మరియు శరీరంలోని ఇతర భాగాలపై జుట్టు రాలడానికి కారణమవుతుంది. ఒత్తిడి స్వయం ప్రతిరక్షక ప్రతిచర్యను ప్రేరేపిస్తుంది కాబట్టి, ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే?ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే? ఒత్తిడి కొన్ని రకాల జుట్టు రాలడాన్ని పెంచుతుంది. మీకు ఆండ్రోజెనెటిక్ అలోపేసియా (మగ లేదా ఆడ బట్టతల) లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (ఖఅూా) వంటి హార్మోన్ లేదా జన్యు సంబంధిత సమస్య ఉంటే, ఒత్తిడి పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. జుట్టును పాడు చేస్తుంది పెరిగిన ఒత్తిడి మీ జుట్టుకు హాని కలిగిస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మీరు మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోరు. అలాగే జుట్టును లాగడం లేదా కట్టుకోవడం వల్ల జుట్టు మరింత దెబ్బతింటుంది. జుట్టు రాలడానికి దారితీసే ఇలాంటి ప్రవర్తనలకు దూరంగా ఉండాలి. కానీ, జుట్టు రాలడం అంతా ఒత్తిడికి సంబంధించినది కాదని నిపుణుడు పేర్కొన్నాడు. ఇతర అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా జన్యుపరమైన అంశాలు కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...!పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...! ఇంటి నివారణలు ఒత్తిడి–ప్రేరిత జుట్టు నష్టం కోసం ఖచ్చితమైన చికిత్స లేదు. కానీ జుట్టు రాలడానికి చికిత్సలు మరియు ఇంటి నివారణలు ఉన్నాయి. అవి మీ జుట్టు యొక్క స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. కొబ్బరి నూనె ఉపయోగించండి కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టుకు పోషణ మరియు తేమను అందిస్తాయి. మరియు ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు మీ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పొడి లేదా దెబ్బతిన్న జుట్టు ఉన్న మహిళలు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. నూనెను జుట్టు మరియు తలకు పట్టించి, కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూతో జుట్టును కడగాలి. హెయిర్ డ్యామేజ్ తీవ్రతను బట్టి వారానికి ఒకటి లేదా రెండు సార్లు ఇలా చేయవచ్చు. కలబంద కలబందలో ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇవి ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు స్కాల్ప్‌కు ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. సెన్సిటివ్ లేదా డ్రై స్కాల్ప్ ఉన్న మహిళలు కలబంద జెల్‌ను సహజ కండీషనర్‌గా ఉపయోగించవచ్చు. జెల్‌ను జుట్టు మరియు తలకు అప్లై చేసి, 10 నుండి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూని ఉపయోగించి జుట్టును కడగాలి. కనీసం వారానికి ఒకసారి ఇలా చేయండి. అర్గన్ నూనె ఆర్గాన్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. పొడి లేదా పొడి జుట్టు ఉన్న మహిళలు ఆర్గాన్ నూనెను లీవ్-ఇన్ కండీషనర్‌గా ఉపయోగించవచ్చని నిపుణులు



సిఫార్సు చేస్తున్నారు. జుట్టు చివర్లకు కొద్ది మొత్తంలో నూనె రాయండి, నెత్తిమీద చర్మాన్ని నివారించండి మరియు కావలసినప్పుడు జుట్టును విడదీయండి. ఉల్లిపాయ రసం ఉల్లిపాయ రసంలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఉల్లిపాయ రసాన్ని ఉపయోగించడానికి, కొన్ని ఉల్లిపాయ ముక్కలను కలపండి మరియు రసం తీయండి. దీన్ని నేరుగా మీ తలకు పట్టించి 30 నిమిషాల తర్వాత కడిగేయండి. స్కాల్ప్ మసాజ్ అనేది ఒత్తిడిని తగ్గించడానికి మరియు మీ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే గొప్ప మార్గం. ఇది మీ జుట్టుకు పోషణను అందిస్తుంది మరియు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది.

## విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు కుల, మతాలతో సంబంధం లేకుండా వారి వారి సాంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తుంటారు. అందులో కొన్ని మనకు చాలా వింతగా, విచిత్రంగా అనిపిస్తుంటాయి. కొన్ని ఆచారాలు చూస్తే ఇదేంటి ఇలా చేస్తున్నారు అని మనసులో అనిపిస్తుంది. అవి పాటించే వారికి కొత్తగా అనిపించకపోయినా, కొత్తగా చూసే వారికి వింతగా అనిపించడం సహజం. అలాంటి కొన్ని భారతీయ ఆచారాలను విదేశీయులు చూస్తే వింతగా ఫీలవ్వడం పక్కా. విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.కాళ్లను తాగి ఆశీస్సులు తీసుకోవడం: భారత దేశ వ్యాప్తంగా పాటించే ఆచారం ఇది. పెద్దల ఆశీస్సులు తీసుకోవడానికి వంగి వారి కాళ్లకు తాకుతాం. వాళ్లు మన తలపై చేయి పెట్టి దీవిస్తుంటారు. పెద్దలకు మనం ఇచ్చే గౌరవం కూడా. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఇలా కాళ్లు తాకి ఆశీర్వాదాలు అడుగుతాం. అయితే విదేశాల్లో ఇలా పెద్దలను ప్రత్యేకంగా గౌరవించే ఆచారం ఉండదు. మరి ఇది వారికి వింతగానే అనిపిస్తుంది కదా.. పెద్దలను పిలిచేటప్పుడు బంధుత్వం కలపడం: పెద్దలను పిలిచేటప్పుడు అంకుల్, ఆంటీ, తాత అంటూ సంబోధిస్తూ పిలవడం మనకు చాలా సహజం. వారితో ఎలాంటి బంధుత్వం లేకపోయినా, వారిని చూడటం అదే తొలిసారి అయినప్పటికీ అలా అంకుల్, ఆంటీ అని పిలవడం మనకు చిన్నప్పటి నుంచి అలవాటైన పిలుపు. తల్లిదండ్రులతో కలిసి ఉండటం: చాలా దేశాల్లో తల్లిదండ్రులతో కలిసి ఒకే ఇంట్లో ఉండటం అనేది ఉండదు. ఒక వయస్సు వచ్చాక పిల్లలు ఇల్లు వదిలి వెళ్లిపోతుంటారు. ప్రత్యేక సందర్భాల్లో, శుభకార్యాల వేళ మాత్రమే అందరూ కలుస్తుంటారు. భారత్ లో మాత్రం తల్లిదండ్రులతో కలిసి జీవించడం సహజం. నీటితో శుభ్రం చేసుకోవడం: చాలా దేశాల్లో టాయిలెట్‌కు వెళ్తే టాయిలెట్ పేపర్ వాడి శుభ్రం చేసుకుంటారు. భారత్ లో మాత్రం నీటిని వాడతారు. ఇక్కడ పేపర్లు వాడటం వింత, అక్కడి వారికి నీటిని వాడి శుభ్రం చేసుకోవడం వింత. కుల విధానం: భారత్ లో ఎన్నో మతాలు, ఆ మతాల్లో వివిధ కులాలు. విదేశాల్లో క్లాస్ సిస్టమ్ ఉంటుంది. కానీ క్యాస్ట్ సిస్టమ్ ఉండదు. మన దగ్గరు స్థాయి భేదం ఉండదు కానీ, కుల భేదం ఉంటుంది. పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లు: పెద్దలు పెళ్లి కుదర్చడం మన దగ్గర చాలా




సహజం. అయితే విదేశాల్లో కాదు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన పిల్లలు ఎవరికి నచ్చిన వారిని వాళ్లు చేసుకుంటారు. పెళ్లికి తల్లిదండ్రులను అతిథులుగా ఆహ్వానిస్తారు. ఈ మధ్య కాలంలో ప్రేమ పెళ్లిళ్లు పెరిగినప్పటికీ.. కుటుంబసభ్యుల అనుమతి కోసం ప్రయత్నించడం సహజం. ప్రేమ పెళ్లి కూడా పెద్దలకు నచ్చాలని భావిస్తాం. వాళ్లు ఒప్పుకుంటారా, లేదా అనేది వేరే విషయం. డ్రై డే: మన దగ్గర గాంధీ జయంతి రోజు, పెద్ద పెద్ద పండగల రోజు ప్రభుత్వ సెలవు ప్రకటిస్తుంది. కానీ ఆరోజు వైన్ షాపులకు కూడా సెలవు ఇస్తుంది. పబ్లిక్ హాలిడే రోజుల్లో మద్య నిషేధం మన దగ్గరే ఉంటుంది.

## లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్, ఉమ్మితో అమ్మతనం తెలుసుకోవచ్చు

ఇప్పటి వరకు ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవాలంటే మెడికల్ షాపుల్లో అందుబాటులో ఉండే ప్రెగ్నెన్సీ కిట్లతో యూరిన్ డ్రాప్ వేసి తెలుసుకునే సౌకర్యం ఉండేది. దాంతో పాటు రక్త పరీక్ష ద్వారా కూడా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవచ్చు. తాజాగా శాస్త్రవేత్తలు నోటి లాలాజలంతో




ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునేలా వైద్యరంగంలో విప్లవాత్మకమైన కిట్ ను ఆవిష్కరించారు. ఈ కింట్ తాజాగా యూకేలో, ఐర్లాండ్ లో అందుబాటులోకి వచ్చింది. మరింత తేలికగా పరీక్ష చేసుకునే వీలు: ఇలా లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే కిట్ రావడం ప్రపంచంలోనే ఇది తొలిసారి. ఇప్పటి వరకు మూత్రం లేదా రక్తంతోనే ప్రెగ్నెన్సీ వచ్చిందో లేదో నిర్ధారించేవారు. ఈ కొత్త కిట్ అందుబాటులోకి రావడంతో మరింత తేలికగా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే అవకాశం వచ్చింది. ఇది సాంప్రదాయ పరీక్షలకు ప్రత్యామ్నాయంగా మారబోతోందని సదరు సంస్థ చెబుతోంది. ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు – అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్!ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు – అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్! జెరూసలేంకు చెందిన స్టార్టప్ కంపెనీ తయారీ: ఈ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ ను జెరూసలేంకు చెందిన సాలిగ్నోస్టిక్స్ అనే స్టార్టప్ కంపెనీ అభివృద్ధి చేసింది. ఇది కరోనా టెస్టింగ్ కిట్ లను తయారు చేయడానికి ఉపయోగించే సాంకేతికతపై ఆధారపడి తయారు చేసినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ప్రత్యేకమైన కిట్ ను ఎప్పుడైనా, ఎక్కడైనా సులభంగా వాడే వీలు ఉంటుంది. ఈ కిట్ ను తయారు చేసిన సంస్థ దాదాపు 300 మందిపై క్లినికల్ ట్రయల్స్ చేసినట్లు వెల్లడించింది. 5 నుంచి 15 నిమిషాల్లోనే ఈ కిట్ ఫలితం చూపిస్తుందని తయారీ సంస్థ వెల్లడించింది. ఈయూలో మార్కెట్ కోసం ఇప్పటికే అనుమతి లభించగా.. ఎఫ్‌డీఏ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. థర్మామీటర్‌లా నోట్లో పెట్టుకుంటే చాలు: ఈ ప్రెగ్నెన్సీ కిట్ ను థర్మామీటర్ లా నోట్లు పెట్టుకోవాలి. కింట్ లో వచ్చే స్టిక్ ను నోట్లో పెట్టుకుని కాసేపు ఉంచితే అది లాలాజలాన్ని సేకరిస్తుంది. ఆ తర్వాత దానిని ప్లాస్టిక్ ట్యూబ్ కు బదిలీ చేస్తుంది. అక్కడ బయోకెమికల్ రియాక్షన్ జరుగుతుంది. అనంతరం ఫలితాన్ని వెల్లడిస్తుంది. పిండం అభివృద్ధి చెందడానికి గర్భశయాన్ని సిద్ధం చేయడంలో సహాయపడే ప్రత్యేకమైన హార్మోన్ అయిన హ్ట్రఅఉ(హ్యూమన్ కోరియోనిక్ గోనాడోట్రోపిన్)ని గుర్తించే సాంకేతికతపై ఈ పరీక్ష ఆధారపడి ఉంటుందని సాలిగ్నోస్టిక్స్ కంపెనీ వెల్లడించింది. కచ్చితత్వం ఎంతంటే..: లాలాజలంతో ప్రెగ్నెన్సీ నిర్ధారించే ఈ కిట్ 95 – 97 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుందని తయారీ కంపెనీ పేర్కొంది. సాధారణ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్లు 99 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుంది. అయితే ఈ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ల కచ్చితత్వం.. ఏ సమయంలో టెస్ట్ చేసుకుంటున్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.




# ప్రేక్షకుల ముందుకు కన్నప్ప

## అద్భుతమైన చిత్రం అంటూ నిర్మాత కోన వెంకట్ కితాబు




మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కన్నప్ప' జూన్ 27న శుక్రవారం ప్రేక్షకుల ముందుకురానుంది. భారీ తారాగణంతో రూపొందిన ఈ చిత్రంపై మంచు విష్ణు, మోహన్‌బాబులు భారీ ఆశలు పెట్టుకున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ నేటి తరానికి సందేశాత్మకం కావాలన్న ఆలోచనతో నిర్మించారు. ఇదిలావుంటే టాలీవుడ్ నిర్మాత కోన వెంకట్ రివ్యూ ఇచ్చారు. సినిమా కంటెంట్ తననెంతో ఆకట్టుకుందని పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' ముందుగానే చూడడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా కంటెంట్ ఆసక్తికరంగా ఉంది. ఇందులో ఆశ్చర్యపరిచే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. చివరి అరగంట ప్రేక్షకులు మంత్ర ముగ్ధులవుతారు. ప్రభాస్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. చివరి 20 నిమిషాల్లో విష్ణు అద్భుతంగా నటించారు. ప్రేక్షకులంతా ఆయన నటన గురించి కచ్చితంగా మాట్లాడుకుంటారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మోహన్‌బాబు కూడా అందరికీ గుర్తుండిపోయే పాత్రలో కనిపించారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని.. ఈ కష్ట సమయంలో ఇండస్ట్రీకి మరిన్ని లాభాలు అందిస్తుందని ఆశిస్తున్నా' అని పోస్ట్ పెట్టారు. విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా సిద్ధమైంది. దాదాపు పదేళ్లుగా ఆయన దీనికోసం వర్క్ చేశారు. ముకేశ్ కుమార్‌సింగ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆయన టైటిల్ పాత్ర పోషించగా.. రుద్రగా ప్రభాస్, కిరాతగా మోహన్‌లాల్, శివుడిగా అక్షయ్‌కుమార్, పార్వతిగా కాజల్ అగర్వాల్ నటించారు. భారీ బ్జడెట్‌తో మోహన్‌బాబు దీన్ని నిర్మించారు. ఇందులో ఆయన మహాదేవశాస్త్రిగా ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. 182 నిమిషాలు అంటే 3 గంటల 2 నిమిషాలు రన్‌టైమ్‌తో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

# శరవేగంగా పెద్ద షూటింగ్

## త్వరలో జాయిన్ కానున్న జాన్వీ



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమా పెద్ది. మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించగా సుకుమార్ రైటింగ్స్ తో కలిసి వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను బుచ్చి బాబు భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటిస్తోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ గ్లిమ్స్ ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చెప్పక్కర్లేదు. మరోవైపు ఈ సినిమా షూటింగ్ ను చక చక చేసేస్తున్నారు. కొంత కాలంగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ మధ్య యాక్షన్ సీన్స్ ఫినిష్ చేసారు. అలాగే టాకీ పోర్షన్ సీన్స్ కూడా చేస్తున్నారు. హీరోయిన్ జాన్వీ కపూర్ జూలై 12న పెద్ది షూటింగ్‌లో తిరిగి జాయిన్ కానుంది. ఆ సమయంలో జాన్వీపై కొన్ని కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలు మరియు రెండు పాటలను షూట్ చేయబోతున్నారు. ఇంకా దాదాపు 40 రోజుల చిత్రీకరణ మిగిలి ఉంది. హైదరాబాద్ లో షూటింగ్ ముగించి ఈ నెలాఖరు నుంచి డిల్లీలో షూటింగ్ చేసేందుకు షెడ్యూల్ ఎ÷-లాన్ చేసారు. దాదాపు ఓ ఒక వారం పాటు అక్కడ కీలక సీన్స్ తీయబోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్సీ 16కి సంబంధించిన వర్క్ మొత్తం ఆగస్టు లోపు ఫినిష్ చేయాలని టా÷-గ్గ్÷ట్‌గా పెట్టుకున్నారట. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న పెద్ది 2026 మార్చి 27 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది.

# సరైన భాగస్వామి కోసం వెయిటింగ్

## ప్రస్తుతానికి ఒంటరినే అంటున్న దంగల్ బ్యూటీ

నటుడు విజయ్ వర్మ, 'దంగల్' బ్యూటీ ఫాతిమా సనాషేక్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఫాతిమా పరోక్షంగా స్పందించారు. తాను ఇంకా సరైన భాగస్వామిని పొందలేదని, సింగిల్‌గానే ఉన్నట్లు చెప్పారు. ఆర్.మాధవన్, ఫాతిమా సనాషేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల ముంబయిలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఆమె ప్రేమ, రొమాన్స్ గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'ఒకరినొకరు గౌరవించుకోవడం.. ఇష్టాయిష్టాలను పంచుకోవడంలోనే నిజమైన ప్రేమ దాగి ఉంటుంది. అదే విధంగా కొన్ని విషయాల్లో సర్దుకుపోవాల్సి ఉంటుంది. అలా చేసినప్పుడే బంధాలనేవి సజావుగా సాగుతాయి' అని ఆమె చెప్పారు. దీనిపై ఓ విలేకరి స్పందిస్తూ.. 'వ్యక్తిగత జీవితంలో మీ భాగస్వామిని కనుగొన్నారా?' అని ప్రశ్నించగా.. 'ఇంకా అలాంటి వ్యక్తి నా జీవితంలోకి రాలేదు. నిజం చెప్పాలంటే, మన ఇష్టాలను అర్థం చేసుకొని మనకు గౌరవం ఇచ్చేవారు కేవలం సినిమాల్లోనే ఉంటారు' అని ఆమె బదులిచ్చారు. 'ఆప్ జైసా కోయి' సినిమా కోసం వర్క్ చేయడంపై మాట్లాడుతూ.. 'ఇదొక విభిన్నమైన ప్రేమకథా చిత్రం. దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశా. ఇలాంటి పాత్రను నేను ఎప్పుడూ పోషించలేదు. నా పాత్రలో ఎన్నో కోణాలు ఉంటాయి. మాధవన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం వస్తే ఎవరు మాత్రం







అంగీకరించరు' అని బదులిచ్చారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 11న ఇది విడుదల కానుంది. హైదరాబాద్‌కు చెందిన విజయ్ వర్మ ప్రస్తుతం బాలీవుడ్‌లో నటుడిగా రాణిస్తున్నారు. సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్నారు. 'లస్ట్ స్టోరీస్ 2' సమయంలో తమన్నాతో ఆయన ప్రేమలో పడిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలరీత్యా వీరిద్దరూ విడిపోయినట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే తన తదుపరి ప్రాజెక్ట్ 'ఉల్ జలూల్ ఇష్క్' నటి ఫాతిమా సనాషేక్‌తో ఆయన డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి ఓ రెస్టరంట్ వద్ద కనిపించడంతో ఈ వార్తలు తెర పైకి వచ్చాయి.



# ఎన్టీఆర్, హృతిక కాంబో

## వార్-2 కౌంట్ డౌన్ స్టార్ట్




హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2' అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అడ్వాణీ కథానాయిక. ఈ స్పై థ్రిల్లర్ కోసం సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో 50 రోజుల్లో ఇది విడుదల కానున్న నేపథ్యంలో చిత్రబృందం కౌంట్‌డౌన్ మొదలుపెట్టింది. సినిమాలోని ప్రధాన నటీనటుల సరికొత్త పోస్టర్లను సోషల్‌మీడియాలో పంచుకుంది. ఈ ప్రచార చిత్రాలను అభిమానులతో పంచుకున్న ఎన్టీఆర్.. 'బెట్ కాస్తున్నా.. ఇలాంటి వార్‌ను మీరెప్పుడూ చూసి ఉండరు. కౌంట్‌డౌన్ మొదలుపెట్టండి' అని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. 2019లో విడుదలైన 'వార్'కు కొనసాగింపుగా ఇది రూపొందుతోంది. ఆగస్టు 14న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రాన్ని ఉద్దేశించి దర్శకుడు అయాన్ ముఖర్జీ ఇటీవల స్పందించారు. 'వార్'కు కొనసాగింపుగా వస్తోన్న చిత్రం కావడంతో 'వార్ 2' విషయంలో నాపై ఎంతో బాధ్యత ఉంది. ఇది నాకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు ఆనందిస్తున్నా. ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకొని దీనిని భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నా' అని చెప్పారు. 'వార్ 2'కు సంబంధించిన సాంగ్ చిత్రీకరణలో భాగంగా గురువారం ఎన్టీఆర్ ముంబయి చేరుకున్నారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో ఆయన్ని ఫొటోగ్రాఫర్లు క్లిక్‌మనిపించారు. ఈక్రమంలో ఆయన చేతిలోని 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్' పుస్తకం అందరి దృష్టినీ ఆకర్షించింది.

## వైఎస్ఆర్సిపి కాకినాడజిల్లా విస్తృత స్థాయి సమావేశం



.కాకినాడ(విజయ సారథి):కాకినాడ టౌన్ సూర్య కళామందిర్ నందు శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా వైయస్సార్సీపి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నఉభయగోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాల అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోకాకినాడ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా మాజీ మంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ,ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీ కృష్ణం రాజు కాకినాడ జిల్లా పార్లమెంట్ పరిశీలకులు సూర్యనారాయణ రాజుగా,మాజీ ఎంపీ వంగ గీత విశ్వనాథ్ ,మాజీ మంత్రివర్యులు తోట నరసింహ ,పెద్దాపురం ఇన్చార్జ్ దవులూరి దొరబాబు , ఎమ్మెల్సీ అనంత బాబు ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు,జడ్పీటీసీలు,ఎంపీపీలు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీఈ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలి

**కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న కల్లూరు ఎంఇఓ శ్రీనివాస్ ని సస్పెండ్ చేయాలి**

**జిల్లా విద్యాశాఖ అధికారితో చర్చించిన రాయలసీమ విద్యార్థి జెఎసి ఛైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు**

కర్నూలు(విజయ సారథి):ఉచిత మరియు నిర్బంధ విద్య బాలల హక్కు చట్టం 2009లోని సెక్షన్ 12(1)(ఇ) ప్రకారం ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలలు 1వ తరగతిలో 25% సీట్లను ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు రిజర్వ్ చేసి, నాణ్యత ప్రమాణాలతో కూడిన కార్పోరేట్ విద్యను ఉచితంగా అందించాలని రాయలసీమ విద్యార్థి జెఎసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక కర్నూలు నగరంలోని కలెక్టరేట్ నందు జిల్లా విద్యా శాఖ అధికారితో విద్యార్థి సంఘాలు చర్చించడం జరిగింది . ఈ సందర్భంగా కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం విద్య కేవలం సేవ మాత్రమేనని విద్యను వ్యాపారం చేయరాదన్న విషయాన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు గుర్తుపెట్టు కోవాలన్నారు. కొన్ని ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు పుస్తకాల పేరుతో పది వేల నుండి ఇరవై వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, అంతే కాకుండా పాఠశాలలోనే యూనిఫాం, బూట్లు, టై, బెల్ట్, వాటర్ బాటిల్స్ విక్రయిస్తూ పాఠశాలలను అంగళ్లుగా మార్చారన్నారు. కేవలం 5% ఆదాయాన్ని మాత్రమే యాజమాన్యాలు తీసుకోవాలన్న నిబంధన విద్యా సంస్థల యాజమాన్యాలు పాటించడం లేదన్నారు. మొదటి విడతలో ఆర్టీఈ చట్టం ప్రకారం కర్నూలు అర్బన్ లో 840 మందికి కేటాయించగా 362మంది విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్ ఇచ్చి 478 మంది విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వలేదని, కల్లూరు మండలంలో 463 మంది విద్యార్థులకు కేటాయించగా 160 మంది విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్ ఇచ్చారని 303 మంది విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు పునరాలోచించి ఆ విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలని కోరారు. కల్లూరు ఎంఇఓ శ్రీనివాస్ గారిని సస్పెండ్ చేయాలివాస్తవాలను వక్రీకరిస్తూ అంఖీ న్యూస్ ఛానల్ లైవ్ డిబేట్ నందు కల్లూరు మండలంలో 100% అడ్మిషన్లు ఇచ్చినట్లు చెప్పిన కల్లూరు మండలం ఎంఇఓ శ్రీనివాస్ గారిని సస్పెండ్ చేయాలని రాయలసీమ విద్యార్థి జెఎసి తరుపున డిమాండు చేశారు. గతంలో కూడా ఎంఇఓ గారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతూ ఆర్టీఈ విద్యార్థులు ఫీజులు కట్టాలని వారి కార్యాలయ సిబ్బంది చేత ఫోన్స్ చేయించారని తెలిపారు. కల్లూరు మండలంలో అనుమతులు లేకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు నిర్వహిస్తున్న మండల విద్యాశాఖ అధికారి వారు చూసి చూడనట్టు వ్యవహరిస్తూ వారి దోపిడీకి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు భరత్ కుమార్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎద్దుపెంట అంజి, ఆల్ ఇండియా బీసీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాలక్రిష్ణ వాల్మీకి, రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్స్ ఫెడరేషన్



రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు, ప్రోగ్రేసివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఉదయ్, బిసి స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మహేష్, విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ రఘునాథ్, ఆఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలి. :ఏఐఎస్ఎఫ్

మంత్రాలయం(విజయ సారథి):అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పిహెచ్ఎస్ పాఠశాల నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రంలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది శ్రీ మఠానికి వచ్చేటటువంటి భక్తులు వాళ్ల వాహనాలను స్కూల్ గ్రౌండ్ లోనే నిలిపివేయడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా కొంతమంది ఆకతాయిలు వలన పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థినిలకు రక్షణ లేకుండా పోయింది జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని అనేకసార్లు ధర్నా నిర్వహించినప్పటికీ ఏ ఒక్కరు కూడా పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా విద్యార్థినీ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు అనంతరం ఎంపీడీవో ఆఫీస్ లో ఉన్నటువంటి జూనియర్ అసిస్టెంట్ నాగరాజు ఆచారి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు వీరేష్ దివాకర్ ప్రాణేష్ వినోద్ అరుణాచారి నాగరాజు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# రాష్ట్రంలో ఉత్తమ జిల్లాగా నిలవాలి

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి..**

**క్షేత్రస్థాయి అధికారులతో బాగా పని చేయించాలి**

**అధికారుల పనితీరు, ప్రవర్తనలో మార్పు రావాలి**

**ఫిర్యాదులు వస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.**



అనంతపురం(విజయ సారథి):రాష్ట్రంలో అనంతపురం జిల్లా ఉత్తమ జిల్లాగా నిలవాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ప్రాథమిక కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, క్షేత్రస్థాయి అధికారులతో బాగా పని చేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో సానుకూల అవగాహన (పాజిటివ్ పర్సెప్షన్) పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సకాలంలో, ప్రభావవంతంగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై చాలా సీరియస్ గా ఉన్నారన్నారు. ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సకాలంలో, మరింత ప్రభావవంతంగా అమలు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆయా కార్యక్రమాల అమలులో అధికారుల పనితీరు, ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. జిల్లాలో అధికారుల ప్రవర్తన సరిగా లేదు అనేది వస్తోందని, అలా ఉండడానికి వీలు లేదన్నారు. అధికారుల వైఖరి వల్ల పలు అంశాల్లో జిల్లా ర్యాంకింగ్ తగ్గిపోతోందని, వారి ప్రవర్తన, వైఖరి మార్చుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సానుకూల అవగాహనపైన జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా అధికారులు చిత్తశుద్ధి చూపించాలని, పనిచేయడంలో వైఫల్యం ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో సానుకూల అవగాహన పెరిగేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేయాలని, ఫిర్యాదులు వస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల అమలులో లోతుగా దిగి సానుకూల అవగాహన శాతం పెంపొందించేలా చూడాలన్నారు. రాష్ట్రంలో అనంతపురం జిల్లా ఉత్తమ జిల్లాగా నిలవాలన్నారు. ఆయా కార్యక్రమాల అమలులో భాగంగా క్షేత్రస్థాయిలో ఫిర్యాదులు వస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, సర్వే శాఖ పరిధిలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు బాగా పనిచేయాలని, కిందిస్థాయి అధికారులతో కూడా బాగా పనిచేయించాలన్నారు. ప్రభుత్వం నుంచి సానుకూల అవగాహన రిపోర్ట్ వచ్చే నెల వస్తుందని, ఇందులో మంచి ఫలితాలు వచ్చేలా అధికారులు శ్రమ పెట్టి పని చేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు ప్రొఫార్మాలు తయారు చేయాలన్నారు. ఆయా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేసి నివేదిక అందించాలని, అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, మైన్స్ ఏజి ఆదినారాయణ, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, జిల్లా టీబి అధికారి అనుపమ జేమ్స్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సర్వే ఏడి రూప్లానాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

**ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

నందికొట్కూరు జూన్ 27:-కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులతోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ నందికొట్కూరు డివిజన్ కార్యదర్శి హరి వర్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ...నందికొట్కూరు మండలంలో ఉన్న కార్పొరేట్, ప్రవేట్, పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ బెల్టు, షూ వంటి వాటి పేర్ల తొ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను నడుపుతున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లగా పిలుస్తున్నారని ఆరోపించారు. విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారము గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి అని తెలిపారు.

## లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల(విజయ సారథి):పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంత్రి ఫరూక్ గారి క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కొట్టాల శివ నాగిరెడ్డి , ప్రేమ్ నాథ్ రెడ్డి , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## విచారణలో భాగంగా జగన్ వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు



గుంటూరు,జూన్27: పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్ధుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన

## జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు. ÷ళిసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు.

## నూతన దర్గా భూమిపూజలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండలం మాధవరం నందు ఆదోని రోడ్డు ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న గోఖర్ ఉసేని తాత దర్గా భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా దర్గా పెద్దలు ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ఆహ్వానించి,ప్రత్యేక ఫాతేహలు నిర్వహించి భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ,దర్గా నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు/మాజీ జడ్పీటీసీ రాజశేఖర రెడ్డి,గోఖర్ ఉసేని దర్గా పీఠాధిపతి రహమతుల్లా ఖాద్రీ,షాహపూర్ పీఠాధిపతి ఫకృద్దీన్ ఖాద్రీ, వీరయ్య స్వామి,హనుమంత రెడ్డి,జగన్నాథ్,కురువ జయరాం తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు(విజయ సారథి):ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా కలెక్టరేట్ లో ఉన్న ఈవీఎం గోడౌన్ ను శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, రాజకీయ పార్టీ ప్రతినిధులు బిజెపి తరఫున సాయి ప్రదీప్ , జనసేన పార్టీ తరఫున మంజునాథ్, బహుజన సమాజ్ వాదీ పార్టీ డిస్టిక్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ తరఫున తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ పి.రాజు, కాంగ్రెస్ పార్టీ తరఫున బజారన్న పాల్గొన్నారు.

# 'అత్యున్నత లక్ష్యాలకు అద్భుత వేదిక' కడప ఆర్ట్స్ కళాశాల..!

## ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్.



కడప(విజయ సారథి):అత్యున్నత లక్ష్యాలను చేరుకోవడానికి విద్యార్థులకు ఉన్న అద్భుత వేదిక కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్ కళాశాల) అని.. ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ అన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ పీజీ సెట్ 2025) ఫలితాలలో ఎం.కామ్ సబ్జెక్ట్ నందు రాష్ట్ర వ్యాప్తంగా మొదటి ర్యాంకును సాధించిన కళాశాల విద్యార్థి ఎం. చిన్మయ వెంకట సాయి కి.. శుక్రవారం తన చాంబర్ నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ నగదు బహుమతి అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆర్ట్స్ కళాశాలలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని కంప్యూటర్ ల్యాబ్, ఎన్.సి.సి, స్పోర్ట్స్, విశాలమైన ఆట స్థలము మరియు అతిపెద్ద లైబ్రరీ అదేవిధంగా ఏ కళాశాలలో లేని అత్యున్నత అర్హతలు గల అధ్యాపకులు విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. కావున విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ఆర్ట్స్ కళాశాలలో చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. రమేష్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్. రామకృష్ణ, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్.సి.సి అధికారి కెప్టెన్. డాక్టర్. నీలయ్య, డాక్టర్ మధుసూదన, డాక్టర్ నాగరాజు, డాక్టర్ కృష్ణవేణి, శివరాం, రెడ్డి భాష, రాధిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడుఎమ్మెల్యే సత్య ప్రభ చే పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ

కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో మండలప్రాథమిక పాఠశాలజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయిన సందర్భంగా నూతనంగా తొమ్మిదో తరగతి తరగతి గదులను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా శుక్రవారం ప్రారంభించారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యింది అన్నారు.నాడు బినేడు పేరిట కోట్ల రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. పాఠశాలకి రంగులు, పుస్తకాలపై బొమ్మలు వేసుకొని గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పెడుతుంది అన్నారు .సమయానికి విద్యార్థులకు పుస్తకాలు, కిట్స్ పంపిణీ చేయడం, ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు, గత ప్రభుత్వం నాసిరకం కిట్స్ ఇస్తే, కూటమి ప్రభుత్వం నాణ్యత తో కూడిన కిట్స్ పంపిణీ చేస్తుంది అన్నారు... ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, వి.గిరి కుమార్, ఎంఈఓ బి. అబ్బాయి ,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎంపీడీవో సూర్యనారాయణ, బిజెపి నాయకుడు సింగిలి దేవి సత్తిరాజు,ఎస్ఎంసి చైర్మన్ సత్యనారాయణ ప్రసాద్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్తులు ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి కృషి చేయండి

## నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్. సుబ్రమణ్యం

.కర్నూలు(విజయ సారథి): జిల్లాలలో గుర్తించబడిన ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధి కృషి చేయాలి అని నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఉదయం ఢిల్లీ నీతి ఆయోగ్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ను నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఈ.వో మాట్లాడుతూ... దేశంలో గుర్తించిన 329 జిల్లాలలోని 500 ఆస్పిరేషనల్ బ్లాక్ లను జిల్లా కలెక్టర్లు అభివృద్ధి చేయాలని ఆదేశించారు.వ్యవసాయం , విద్య , నీటి సౌకర్యాలు , స్కిల్ డెవలప్మెంట్ , పోషకాహారం అందించడం , అంగన్వాడీ కేంద్రాలు మొదలగు వాటిని వెంటనే అభివృద్ధి చేయాలని ఆదేశించారు. గుర్తించబడిన బ్లాక్ లలో అన్ని మౌలిక సౌకర్యాలు సంతృప్తి స్థాయికి వరకు కల్పించే చర్యలు తీసుకోవాలని వాటికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలియజేశారు.సరికొత్త ఆలోచనలతో అభివృద్ధికి తీసుకునే చర్యల నివేదికలు పంపినట్లయితే వాటిని పరిశీలించి , ఆమోదంచి నిధులు సమకూర్చడం జరుగుతుందని , వీటి ద్వారా బ్లాకులు మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మంచి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆస్పిరేషన్ జిల్లాల డెల్టా ర్యాంక్స్ ను ప్రకటించారు. భవిష్యత్తులో నెలవారి మరియు త్రైమాసిక ర్యాంకులు , అవార్డులు ప్రకటిస్తామని ఇందులో రెండున్నర కోట్ల రూపాయలు మరియు మూడు కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహకాలు ఉంటాయని తెలియజేశారు. జిల్లా కలెక్టర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బ్లాక్ ల అభివృద్ధికి సంపూర్ణంగా కృషి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశానికి గీతాంజలి గుప్తా అడిషనల్ సెక్రటరీ నీతి ఆయోగ్ , నీతి ఆయోగ్ మెంబర్ వినోద్ కుమార్ పాల్ పాల్గొని పలు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు వచ్చేలా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు నీతి ఆయోగ్ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి సిపిఓ



హిమ ప్రభాకర్ రాజు, హౌసింగ్ పీడీ చిరంజీవి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , జెడి అగ్రికల్చర్ వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు,ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీఈవో శామ్యూల్ పాల్, ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాస్కర్, ఐ సి డి ఎస్ పిడి నిర్మల, డిడి గ్రౌండ్ వాటర్ శ్రీనివాస రావు, జిల్లా అస్పిరేషనల్ బ్లాక్స్ మండల కోఆర్డినేటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా పగిడాల అమానుల్ల




కర్నూలు(విజయ సారథి):రాష్ట్ర కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా పగిడాల అమనుల్ల గారు నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు శాలిదాదా గాంధీ అమనుల్ల గారిని రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నియామక పత్రాన్ని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు అమన్ కి అందజేశారు. అనంతరం సుధాకర్ బాబు మాట్లాడుతూ యువకుడు న్యాయవాదిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న పగిడాల అమానుల్లను ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సెల్ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషిస్తున్నామనీ కాంగ్రెస్ పార్టీకి కావాల్సింది యువ సైనికులు ఆ సైనికులలో భాగంగానే అమనుల్ల ఉన్నాడని పార్టీని బలోపేతం చేస్తాడని నమ్ముతున్నామని ఈ దేశానికి పట్టిన చీడ బిజెపి పార్టీ అని దేశాన్ని భ్రష్టు పట్టిస్తూ మన దేశాన్ని అధికారం కోసమే పాలిస్తున్నారనీ ప్రజల పాలన సాగించడం లేదు. ప్రహల్గాంలో జరిగిన సంఘటనను గొప్పగా చెబుతున్నారని ఆదాడి చేశాం, ఈ దాడి చేశాం పహాల్గాం లో జరిగిన దాడుల్లో పాల్గొన్న వారిని ఒక్కరిని అయినా అరెస్టు చేశారా ఒక్కరిని అయిన చంపారా, ఒక్కరిని కూడా పట్టుకోలేదు అని ప్రశ్నించారు. దాడి చేస్తున్నాం అని చెప్పి చేశారు అంటే అక్కడ దాడి చేస్తున్న మీరు అంతా ఖాళీ చేయండి మేము ఊరికే దాడి చేసి ప్రచారం చేసుకుంటాం అది స్వయంగా మీరే ఒప్పుకున్నారు. మేము అక్కడ దాడి చేస్తాం అని మోడీ ప్రభుత్వం ఇక ట్రంపు చేసింది అందరికీ తెలిసిందే అందుకే అన్నారు మా నాయకుడు రాహుల్ గాంధీ, నరేంద్ర సరెండర్ అని ట్రంప్ యుద్ధం ఆపు అంటే ఆపేశారు. మన దేశంలో దాడులు జరిపి ప్రజలను చంపితే కూడా పాకిస్తాన్ పైన ఎలాంటి చర్య లేదు విచారణ మాత్రమే చేశారు. రేపు ఎన్నికల్లో పనికొస్తాయి అని దాడులు చేయడం అవి సాధించినట్టు చెప్పుకోవడం ప్రజలను నమ్మించడమే అని ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదనీ తల్లికి వందనం ఇచ్చావు జగన్ చేసింది చంద్రబాబు చేస్తున్నారు జగన్ ఇచ్చింది 13 వేలు ఇచ్చాడు, చంద్రబాబు ఇచ్చింది 13 వేలే ఇచ్చాడు తేడా ఏమీ ఉంది అని ప్రశ్నించాడు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వచ్చిన వారంలో ఉచిత బస్సు ప్రకటించాం రాష్ట్రమంతా దాన్ని కాపీ కొట్టావు. ఇప్పుడేమంటావ్ ఇప్పటివరకు ఇవ్వలేదు ఇస్తే కూడా జిల్లా వరకే అంటున్నావ్ ఇస్తే రాష్ట్రమంతా ఇవ్వు ఇది మహిళలకు ఉచిత బస్సు అవుతుంది కాబట్టి వెంటనే ఉచిత బస్సు హామీని అమలు చేయాలని, జగన్ చేసే దానికి, చంద్రబాబు చేసిన దానికి పెద్ద తేడా లేదు అప్పుడు డబ్బు పెట్టి ఇసుక కొన్నాం ఇప్పుడు డబ్బు పెట్టి ఇసుక కొంటున్నాం ఉచితంగా ఏదీ లేదు అప్పుడు ట్రాక్టర్ 4,500, ఇప్పుడు 4500 పెట్టుకుంటున్నాం అప్పుడు గత ప్రభుత్వం జేబులోకి వెళ్తున్నాయి, ఇప్పుడు తెలుగుదేశం పార్టీ వాళ్ళ జోబులోకి వెళ్తున్నాయి అని సుధాకర్ బాబు గారు ప్రశ్నించారు. అమనుల్ల మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీలో కష్టపడితే కచ్చితంగా ఫలితం దక్కుతుందనీ నాకు ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందనీ నాకు సహకరించిన ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గారికి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రెసిడెంట్ దాదాగాంధీ గారికి, సుధాకర్ బాబు గారికి, బాబురావు గారికి నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. నేను చేసే కార్యక్రమాలు మైనార్టీ ముస్లింలను బలోపేతం చేయాలని చాలావరకు ముస్లింలు చదువుకొని కూడా పనులకు వెళ్తున్నారు ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దాలని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలనుకున్నాం కేంద్ర ప్రభుత్వం మైనార్టీల మీద చిన్నచూపు చూస్తుందని దీనిని తీవ్రంగా ఖండిస్తు, కాంగ్రెస్ పార్టీని బలోపితం చేస్తాం రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే మా లక్ష్యం అని అమానుల్లా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్టియుసి ఫెడరేషన్ అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి జిల్లా చైర్మన్ ఎజాస్ అహ్మద్, డిసిసి మాజీ కార్యదర్శి అబ్దుల్ హై, ఐ ఎన్ టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## ఈ నెల 30 వ తేదీ నాటికి బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలి

## :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి):ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ, సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా టెలి కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం సచివాలయ ఉద్యోగుల బదిలీల బదిలీల అంశం పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 28, 29 వ తేదీలలో సచివాలయ ఉద్యోగులకి కౌన్సిలింగ్ నిర్వహించి, 30 వ తేది నాటికి ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన వారికి ఖచ్చితంగా బదిలీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వికలాంగులు, వితంతువులు, స్పౌజ్ కేసులకు సంబంధించి జి.ఓ.ఎం.ఎస్.నెం.4,5 ప్రకారం రిక్వెస్ట్ బదిలీలను చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.బదిలీల ప్రక్రియలో ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. అనంతరం ఆయా శాఖల అధికారులతో మాట్లాడి బదిలీలకు సంబంధించి తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.టెలి కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ




హుస్సేన్ పీరా, డీఆర్వో వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ రామచంద్రా రెడ్డి, డి ఎం హెచ్ ఓ శాంతి కళ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవం

తిరుపతి(విజయ సారథి):ప్రపంచ ఎంఎస్ఎంఇ దినోత్సవాన్ని స్థానిక తాజ్ హోటల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంఎస్ఎంఈ,సెర్ప్, ఎన్నారై ఎంపవర్మెంట్ అండ్ రిలేషన్స్ శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర పరిశ్రమలు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ

## శరవేగంగా కొనసాగుతున్న ఉరవకొండ పట్టణం మరియు 7 గ్రామాలకు నీరు అందించే తాగునీటి పథకం పనులు



అనంతపురం(విజయ సారథి):రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ఉరవకొండ పట్టణంతోపాటు మరో 7 గ్రామాలకు తాగునీరు అందించే తాగునీటి పథకం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఉరవకొండ మండలంలోని నింబగల్లు గ్రామం వద్ద ఉరవకొండ పట్టణం, మరో 7 గ్రామాలకు తాగునీరు అందించే తాగునీటి పథకం పైప్ లైన్ ఏర్పాటు కోసం ఫిల్టర్ బెడ్లు సిద్ధం చేయగా, ఇందులో ఏర్పాటు చేసేందుకు మైక్రో ఫిల్టర్స్ అక్కడ చేరుకున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ పట్టణం మరియు ఇతర గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇందులో భాగంగా అవసరమైన నిధులను విడుదల చేయించి తాగునీటి పథకం పనులను వేగవంతంగా చేపట్టేందుకు మంత్రి పయ్యావుల కేశవ్ చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఫిల్టర్ బెడ్లు నింబగల్లు వద్దకు చేరుకున్నాయి. త్వరలోనే ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా చేపట్టేందుకు ఆర్థిక మంత్రి ఆదేశాలతో సంబంధిత శాఖ అధికారులు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగా పిఏబీఆర్ డ్యాం నుంచి ఉదిరిపికొండ, ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి తాగునీటి పైప్ లైన్ పనులు పూర్తి అయి ఇప్పటికే ట్రయల్ రన్ ను అధికారులు పూర్తి చేశారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com